అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..



గ్రూప్-1 మార్కులు వెల్లడి

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 2 సంచిక -14 మంగళవారం 11 మార్చి 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -8 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## తెలంగాణకు నిధుల కోసం

# అవసరమైతే ధర్నా

## : చిట్‌చాట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి

**రాష్ట్రానికి నిధులు రాకూడదని బీఆర్ఎస్ చూస్తోందని విమర్శ**

**రాష్ట్ర అభివృద్ధి, నిధులపై చర్చకు సిద్ధమన్న రేవంత్ రెడ్డి**

**కిషన్ రెడ్డి చర్చకు సిద్ధం కావాలన్న ముఖ్యమంత్రి**



**హైదరాబాద్,వమార్చి10( జర్నలిస్ట్ వార్త):** తెలంగాణకు నిధుల విషయంలో అవసరమైతే, సందర్భం వస్తే ఢిల్లీలో ధర్నా చేస్తామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రానికి నిధులు రాకూడదని బీఆర్ఎస్ చూస్తోందని ఆరోపించారు. సీఎల్పీలో ఆయన మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, నిధులపై తాము చర్చకు సిద్ధమని చెప్పారు.ఈ అంశాలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చర్చకు సిద్ధం కావాలని సవాల్ విసిరారు. కిషన్ రెడ్డితో చర్చకు తాను, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వస్తామని ఆయన పేర్కొన్నారు. తెలంగాణకు అధిక నిధులు ఇచ్చినట్లు నిరూపిస్తే కిషన్ రెడ్డికి, బీజేపీ నాయకులకు సన్మానం చేస్తామని అన్నారు.,మిగతాది 2లో...

## ప్రణయ్ హత్య కేసులో

# ఏ2 కు మరణశిక్ష

**ఏ2గా ఉన్న సుభాష్ శర్మకు మరణశిక్ష విధించిన నల్గొండ కోర్టు**

**అమృతను ప్రేమించి పెళ్లిచేసుకున్న ప్రణయ్**

**2018లో ప్రణయ్ ని హత్య చేయించిన అమృత తండ్రి మారుతిరావు**

**ఏ1గా ఉన్న మారుతిరావు 2020లో ఆత్మహత్య**





నల్గొండ **మార్చి10( జర్నలిస్ట్ వార్త):** :అప్పట్లో సంచలనం సృష్టించిన ప్రణయ్ హత్య కేసులో నల్గొండ ఎస్సీ, ఎస్టీ రెండో అడిషనల్ సెషన్స్ కోర్టు నేడు తుది తీర్పు వెలువరించింది. ఈ కేసులో ఏ2గా ఉన్న సుభాష్ శర్మ కు న్యాయస్థానం తాజాగా మరణశిక్ష విధించింది. సుభాష్ శర్మ బీహార్ కు చెందిన నేరస్తుడు. ఈ కేసులో మిగిలిన ముద్దాయిలకు జీవితఖైదు విధిస్తూ న్యాయమూర్తి తీర్పు వెలువరించారు. కాగా, తీర్పు సమయంలో శిక్ష తగ్గించాలని ముద్దాయిలు న్యాయమూర్తిని వేడుకున్నారు. తాము పిల్లలు గలవాళ్లమని,మిగతాది 2లో...

## పీజీ మెడికల్ రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీంకోర్టు



**హైదరాబాద్,మార్చి10( జర్నలిస్ట్ వార్త):** మెడికల్ విద్యకు సంబంధించి పోస్టు గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సుల్లో ప్రవేశాల కోసం తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన తెలంగాణ మెడికల్ కాలేజెస్ (అడ్మిషన్ ఇన్‌టు పోస్ట్‌గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సులు) రూల్స్ 2017లోని కొన్ని నిబంధనలను సవాల్‌చేస్తూ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ వి ఈశ్వరయ్య దాఖలుచేసిన పిల్‌ను సుప్రీంకోర్టు కొట్టేసింది. ఈ పిల్‌ను విచారించిన జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ ఆగస్టిన్ జార్జ్ మసీహ్‌లతోకూడిన ధర్మాసనం ,మిగతాది 2లో...

## ముగిసిన ఎంఎల్‌సి నామినేషన్ల పర్వం

**- నేడు నామినేషన్ల పరిశీలన**

**- 13 వరకు ఉపసంహరణకు గడువు**

**- ఆ తర్వాత అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు వెల్లడించనున్న ఇసి**



**హైదరాబాద్‌మార్చి10( జర్నలిస్ట్ వార్త):** రాష్ట్రంలో ఎంఎల్‌ఎ కోటా ఎంఎల్‌సి స్థానాలకు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీ తరపున ముగ్గురు అభ్యర్థులు అద్దంకి దయాకర్,శంకర్ నాయక్, విజయశాంతి, సిపిఐ తరపున నెల్లికంటి సత్యం నామినేషన్ దాఖలు చేశారు. ,మిగతాది 2లో...

## డీలిమిటేషన్‌పై డిఎంకె నిరసన

**పార్లమెంట్ ఆవరణలో ఆందోళన**



**న్యూఢిల్లీ,మార్చి10( జర్నలిస్ట్ వార్త):** డీలిమిటేషన్ అంశంపై సోమవారం పార్లమెంట్ ఆవరణలో డిఎంకె నిరసన చేపట్టింది. డిఎంకె తిరుచ్చి శివ సహా పలువురు ఇతర పార్టీల ఎంపిలు ఈ నిరసనలో పాల్గొన్నారు. ఆందోళనలో భాగంగా తిరుచ్చి శివ మిడియాతో మాట్లాడారు. డీలిమిటేషన్ పక్రియకు బదులుగా ప్రత్యామ్నాయాన్ని చేపట్టాలని కేంద్రాన్ని అభ్యర్థించారు. డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలపై తీవ్ర ప్రభావం పడుతుందని మండిపడ్డారు.రాజ్యాంగం ప్రకారం.. జనాభా ఆధారంగా డీలిమిటేషన్ కసరత్తు 2026లో జరగనుందని అన్నారు. 42వ సవరణ మరియు 84వ సవరణల ప్రకారం.. జనాభా నియంత్రణ పురోగతిని పరిగణించాల్సి వున్నందున 25 సంవత్సరాల తర్వాత చేపట్టాలని నిర్ణయించారని అన్నారు. ఆ ప్రాతిపదికన డీలిమిటేషన్ జరిగితే.. తమిళనాడు సహా అన్ని దక్షిణాది రాష్ట్రాలు ప్రతికూలంగా ప్రభావితమవుతాయని పునరుద్ఘాటించారు. దీంతో కేంద్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాన్ని రూపొందించాలని అభ్యర్థిస్తున్నామని అన్నారు. జనాభా ఆధారంగా డీలిమిటేషన్ చేపడితే తమిళనాడు సహా పలు రాష్ట్రాలు చాలా సీట్లను కోల్పోవలసి వుంటుందని అన్నారు. తమిళనాడు 39 సీట్ల నుండి 31కి, కేరళ 20 నుండి 12కి పడిపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. అయితే ఉత్తరాది రాష్ట్రాల్లో సీట్లు 30 నుండి 40కి పెరుగుతాయని, దీంతో పార్లమెంటులో దక్షిణాది రాష్ట్రాలు సమాన ప్రాతినిధ్యాన్ని కోల్పోతాయని అన్నారు.

# సిఎం ఆమరణ దీక్ష చేయాలి

## మీడియాతో కెటిఆర్ చిట్‌చాట్

**బిసి రిజర్వేషన్ల చట్టం కోసం చిత్తశుద్ధిఉంటే**

**జంతర్ మంతర్‌లో దీక్షకుకూర్చోవాలి**

**టిడిఆర్ బాండ్లవ్యవహారంలో భారీ కుంభకోణానికి**

**సిఎం రేవంత్ తెరలేపబోతున్నారు**

**ముఖ్యమంత్రి చుట్టూ నలుగురురియల్ ఎస్టేట్ బ్రోకర్లు**

**బిజెపిసోషల్ మీడియాలో ఎక్కువ, సొసైటీలోతక్కువ**

**ఫార్ములా కేసులో మళ్లీనన్ను విచారణకు పిలుస్తారు**

**అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి కెసిఆర్ హాజరవుతారు**

**రేవంత్‌స్థాయికి మేం చాలు**



## 12 నుంచి అసెంబ్లీ సమావేశాలు

- తొలిరోజు గవర్నర్ ప్రసంగం

**అధికారులతో సమీక్షించిన సిఎస్ శాంతికుమారి**



# పంటలపై అసత్య ప్రచారం

## కలెక్టర్లు, ఎస్‌పిలతోమంత్రులు ఉత్తమ్, తుమ్మల,సిఎస్ వీడియో కాన్ఫరెన్స్

**విద్యుత్ సరఫరాకు ఢోకాలేదు**

**మోటార్లు కాలిపోతున్నాయని,బోర్లు ఎండిపోతున్నాయని కొన్నిశక్తుల దుష్ప్రచారం**

**అధికారయంత్రాంగం రైతులతోసమన్వయం చేసుకోవాలి,**

**తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టండి సాగు నీటి కొరత లేకుండాచూడండి**



# ముగిసిన ఎంఎల్‌సి నామినేషన్ల పర్వం



. నామినేషన్ దాఖలు కార్యక్రమానికి సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, ఎంఎల్‌ఎలు, సిపిఐ నేతలు హాజరయ్యారు. బిఆర్ఎస్ పార్టీ తరపున దాసోజు శ్రవణ్‌కుమార్ నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ మంత్రులు హరీష్‌రావు, తలసాని శ్రీనివాస్, ఇతర నాయకులు పాల్గొన్నారు. సోమవారం(మార్చి 10)తో నామినేషన్ల దాఖలు చేసేందుకు గడువు ముగియనుండగా.. ఒక్క రోజు ముందు కాంగ్రెస్, బిఆర్ఎస్‌తో పాటు సిపిఐ పార్టీలు అభ్యర్థులను ప్రకటించాయి. దీంతో సోమవారం ఆయా పార్టీల ఎంఎల్‌సి అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. అభ్యర్థులు ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. దీంతో నామినేషన్ల ప్రక్రియ పూర్తి అయ్యింది. రాష్ట్రంలో ఐదు ఎంఎల్‌ఎ కోటా ఎంఎల్‌సి స్థానాలకు ఈ నెల 20న ఎన్నికలు జరుగనున్నాయి. ఈనెల 29తో ఎంఎల్‌ఎ కోటాలోని 5 ఎంఎల్‌సి స్థానాలు ఖాళీ కానున్న విషయం తెలిసిందే. కాగా, ఐదు స్థానాలకు ఐదు మంది అభ్యర్థులు ఎంఎల్‌ఎల సంతకాలతో నామినేషన్లు దాఖలు చేశారు. ముగ్గురు ఇండిపెండెంట్‌లు ఒక్క ఎంఎల్‌ఎ సంతకం లేకుండా నామినేషన్ వేశారు. మంగళవారం(మార్చి 11) అధికారులు నామినేషన్లను పరిశీలించనున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నామినేషన్లను తిరస్కరించనున్నారు. ఈ నెల 13న నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియనుండగా.. ఆ తర్వాత అభ్యర్థులు అధికారికంగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఈసీ వెల్లడించనుంది.

# పీజీ మెడికల్ రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీంకోర్టు

(మొదటి పేజీ తరువాయి)

ఈ మేరకు తీర్పు వెలువరించింది. విచారణ సందర్భంగా ధర్మాసనం వ్యాఖ్యానిస్తూ.. 'పిటిషనర్ ఉద్దేశం మంచిదే అనడంలో ఎలాంటి సందేహం లేదని పేర్కొంది. అయితే కోర్టు నిర్ణయాలతో తీవ్రంగా ప్రభావితమయ్యే ఇతర అభ్యర్థుల వాదనలు వినకుండా ఇలాంటి విషయాలపై నిర్ణయం తీసుకోలేమని స్పష్టం చేసింది. ఆల్ ఇండియా బ్యాక్‌వర్డ్ క్లాసెస్ ఫెడరేషన్ అధ్యక్షుడి హోదాలో జస్టిస్ ఈశ్వరయ్య ఈ పిల్ వేసినట్లు సమాచారం. పీజీ మెడికల్ అడ్మిషన్లలో మెరిట్ ఆధారంగా సీట్లు పొందిన రిజర్వ్‌డ్ కేటగిరీ అభ్యర్థులను ఓపెన్ కేటగిరీలో సీట్లు పొందడానికి అనుమతించకుండా రిజర్వ్‌డ్ కేటగిరీలో ఎంచుకోవాలని నిబంధన విధించారు. దీంతో రిజర్వ్‌డ్ కేటగిరీలో సీట్లు తగ్గిపోతున్నాయని, ఈ నిబంధనను మార్చాలని ఆయన సుప్రీంకోర్టును కోరారు. ఈ అంశాన్ని పరిశీలించిన ధర్మాసనం ఇందులో విభిన్న సంక్లిష్టమైన అంశాలు ఉన్నాయని, ఎవరైనా బాధితులు వ్యక్తిగతంగా కోరితే కోర్టు ఆ విషయాలను పరిగణనలోకి తీసుకోవాలని ధర్మాసనం స్పష్టం చేసింది. తెలంగాణ రాష్ట్రంలో టీజీఎడ్‌సెట్ 2025 నోటిఫికేషన్ విడుదలైంది. జూన్ 1వ తేదీన రెండు సెషన్లలో ఆన్‌లైన్ విధానంలో ఎడ్ సెట్ పరీక్ష నిర్వహించనున్నట్లు కన్వీనర్ వెంకట్రాంరెడ్డి తెలిపారు. హనుమకొండలోని కాకతీయ విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలో సెట్ ఛైర్మన్, కేయూ వీసీ ప్రొఫెసర్ ప్రతాప్‌రెడ్డి షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఆన్‌లైన్ దరఖాస్తులు మార్చి 12 నుంచి మే 13వ తేదీ వరకు స్వీకరిస్తారు. రూ 250 అపరాధ రుసుంతో మే 20 వరకు, రూ.500 అపరాధ రుసుంతో మే 24 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

# కేంద్ర మంత్రి బండి సంజయ్ జోక్యంతో 540 మంది బందీలకు విముక్తి

హైదరాబాద్,మార్చి10( జర్నలిస్ట్ వార్త):
ఉద్యోగాల కోసమని వెళ్లి థాయ్‌లాండ్ కేంద్రంగా సైబర్ ఫ్రాడ్ కేఫ్‌లో బందీలుగా మారి బలవంతంగా సైబర్ వెట్టిచాకిరికి గురవుతున్న వందలాది మంది భారతీయ యువతకు విముక్తి లభించింది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జోక్యంతో వీరందరినీ స్వదేశానికి రప్పించే ప్రయత్నం ఫలించింది. మొత్తం 540 మంది బందీలను గుర్తించగా వీరిలో తెలంగాణ, ఏపీకి చెందిన 42 మంది ఉన్నారు. వీరందరినీ 270 మంది చొప్పున రెండు విమానాల్లో తరలించేందుకు ఏర్పాట్లు చేయగా సోమవారం 270 మందితో కూడిన తొలి



విమానం థాయ్‌లాండ్ మై సోట్ నుంచి ఢిల్లీకి చేరుకుంది. మంగళవారం మరో 270 మందితో రెండో విమానం ఇండియాకు రానుందని బండి సంజయ్ కార్యాలయ వర్గాలు తెలిపాయి. వాస్తవానికి వీరంతా విదేశాల్లో ఉద్యోగాలు చేసేందుకు వెళ్లి అక్కడ సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకున్నారు.థాయ్‌లాండ్ కేంద్రంగా వీరందరికీ ఉద్యోగాలిప్పిస్తామని స్థానిక ఏజెంట్ల ద్వారా సైబర్ నేరగాళ్లు ఆయా యువతకు ఆశ చూపారు. వీరిలో కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం రంగపేట గ్రామానికి చెందిన మధుకర్‌రెడ్డి అనే యువకుడు ఇలాగే కొలువు కోసం వెళ్లి బందీగా మారిన విషయం మీడియాలో వచ్చింది. వెంటనే స్పందించిన కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ వారిని రప్పించేందుకు చర్యలు చేపట్టారు. భారత విదేశాంగశాఖకు స్వయంగా లేఖ రాశారు. మయన్మార్, థాయ్‌లాండ్ దౌత్యకార్యాలయాలను అప్రమత్తం చేశారు. ఈ నేపథ్యంలో మయన్మార్ ప్రభుత్వం తన ఆర్మీని పంపి సైబర్ ఫ్రాడ్ కేఫ్‌లో బంధీలుగా ఉన్న భారతీయులను రక్షించింది.

# ప్రణయ్ హత్య కేసులో తుది తీర్పు వెలువరించిన నల్గొండ కోర్టు

(మొదటి పేజి తరువాయి)

ఈ కేసుతో తమకు సంబంధం లేదని అమృత బాబాయి శ్రవణ్ కుమార్ పేర్కొన్నారు. తనకు ముగ్గురు పెళ్లికాని పిల్లలు ఉన్నారని జడ్జి దృష్టికి తీసుకెళ్లారు. కాగా, ఈ కేసులో ఏ1గా ఉన్న మారుతిరావు (అమృత తండ్రి) 2020 మార్చిలో ఆత్మహత్య చేసుకున్నాడు. 2018లో సెప్టెంబరు 14న మిర్యాలగూడలో ప్రణయ్ హత్య జరిగింది. తన కుమార్తెను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడన్న కసితో మారుతిరావు సుపారీ ఇచ్చి ప్రణయ్ ను హత్య చేయించాడు. కాగా , ఈ కేసు విచారణలో న్యాయస్థానం సమగ్రంగా వ్యవహరించింది. ప్రాసిక్యూషన్ తరపున 78 మంది సాక్షులను విచారించింది. వీరిలో 17 మంది సైంటిఫిక్ అధికారులు నిందితుల మొబైల్ ఫోన్లను విశ్లేషించి, నేరం జరిగిన తర్వాత, ముందు నిందితుల మధ్య సంబంధాలను నిర్ధారించారు. జ్యోతి హాస్పిటల్ వద్ద నమోదైన సీసీ కెమెరా దృశ్యాలు కేసులో కీలక ఆధారంగా మారాయి. అమృతవర్షిణి, ప్రణయ్ కుమార్ తల్లి ప్రేమలత ఇచ్చిన వాంగ్మూలం కూడా ఈ కేసులో కీలకంగా నిలిచింది. నిందితుడు సుభాష్ కుమార్ శర్మను వారు గుర్తించడం కేసును ఛేదించడానికి ఉపయోగపడింది. కేసులో సహకరించిన దర్యాప్తు అధికారులు, సిబ్బందిని న్యాయస్థానం అభినందించింది. మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు నిందితులకు బెయిల్ రాకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. దర్యాప్తు అధికారులు నిందితులు తలదాచుకున్న హోటల్స్, లాడ్జీలలోని రికార్డులను సేకరించారు. ప్రతి సాక్ష్యాన్ని క్షుణ్ణంగా పరిశీలించి కోర్టుకు సమర్పించారు.

# 12 నుంచి అసెంబ్లీ సమావేశాలు

- తొలిరోజు గవర్నర్ ప్రసంగం
- అధికారులతో సమీక్షించిన

**సిఎస్ శాంతికుమారి**

హైదరాబాద్,మార్చి10( జర్నలిస్ట్ వార్త): ఈ నెల 12 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. తొలిరోజు ఉభయ సభల సభ్యులను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగిస్తారు. 13న గవర్నర్ ప్రసంగంపై చర్చ ఉంటుంది. 14న హోలీ సెలవు కారణంగా అసెంబ్లీకి కూడా సెలవు. 15న గవర్ర్ ప్రసంగానికి సిఎం రేవంత్ సమాధానం ఇస్తారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న సందర్భంగా రాష్ట్ర శాసన సభ, శాసన మండలి సమావేశాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉన్నతాధికారులతో



సమీక్షా సమావేశం నిర్వహించారు. సోమవారం డా.బి.ఆర్. అంబేద్కర్ సచివా లయంలో అధికారులతో సమీక్షిస్తూ, గౌరవ శాసన సభ్యులు, శాసనమండలి సభ్యులు, లేవనెత్తిన అన్ని ప్రశ్నలకు త్వరితగతిన పూర్తి సమాచారంతో సమాధానాలు పంపాలని, అసెంబ్లీ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సి.ఎస్ అధికారులకు సూచించారు. బడ్జెట్ సెషన్‌లో సరైన సమాచారం అందించేందుకు సంబంధిత కార్యదర్శులు తప్పనిసరిగా హాజరు కావాలని, శాఖల వారీగా నోడల్ అధికారులను కూడా నియమించుకోవాలని సి.ఎస్ అన్నారు. తదుపరి రోజుల్లో వివిధ శాఖల డిమాండ్లపై చర్చ జరగనున్నందున, వివిధ శాఖల వారీగా పూర్తి వివరాలతో అధికారులు సన్నద్ధం కావాలని సి.ఎస్ పేర్కొన్నారు. ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు వికాస్ రాజ్, జయేష్ రంజన్, రవి గుప్తా, ముఖ్య కార్యదర్శులు సందీప్‌కుమార్ సుల్తానియా, శైలజా రామయ్యర్, సంజయ్ కుమార్, దాన కిషోర్, శ్రీధర్, ఎస్.ఎ. యం. రిజ్వీ, కార్యదర్శులు యోగితా రాణా, లోకేష్ కుమార్, క్రిస్టి నా జెడ్ చోంగ్తు, బుద్ధ ప్రకాష్ జ్యోతి, రఘునందన్ రావు, అనితా రామచంద్రన్, ఇతర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

# తెలంగాణకు నిధుల కోసం అవసరమైతే ధర్నా

హైదరాబాద్‌మార్చి10( జర్నలిస్ట్ వార్త):
పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు గుండుసున్నా రావటానికి తానే కారణమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మీడియాతో చిట్‌చాట్‌లో సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై విమర్శలతో దాడి చేశారు. కేసీఆర్‌ను ఓడించి.. సీఎం కుర్చీలో నుంచి దింపింది తానే అన్నారు రేవంత్. ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు గుండు సున్నా వచ్చిందంటే కారణం తానేనని కేటీఆర్ గుర్తించాలని చెప్పారు. స్టేటస్ గురించి కేటీఆర్ మాట్లాడుతున్నారు.. అసలు కేటీఆర్ ఎవరు? ఎక్కడి నుంచి వచ్చారు? అని ప్రశ్నించారు. అధికారం పోయిందనే అక్కసుతో కేటీఆర్ మాట్లాడుతున్నారు. కేసీఆర్‌ది అసెంబ్లీకి వచ్చే స్థాయి కాదన్నారు. క్రిమినల్స్ ఎప్పుడూ కేసులకు భయపడరు. కేసులకు భయపడితే క్రైమ్ చేయరు. అందుకే కేటీఆర్ భయపడను అంటున్నారంటూ రేవంత్‌రెడ్డి విమర్శించారు. కేటీఆర్ గురించి మాట్లాడడం కూడా అనవసరం అంటూ ఎద్దేవా చేశారు. కిషన్‌రెడ్డి నేనే మెట్రో తెచ్చానంటున్నారు.. కిషన్‌రెడ్డి తెచ్చిన మెట్రో ఎక్కడుంది? అని సీఎం రేవంత్ ప్రశ్నించారు. తెలంగాణకు కిషన్‌రెడ్డి నిధులుతెస్తే సన్మానం చేస్తానని చెప్పారు. కనీసం అఖిలపక్ష భేటీకి కిషన్‌రెడ్డి రాలేదని రేవంత్ విమర్శించారు. కిషన్‌రెడ్డి కేంద్రం నుంచి నిధులు తెస్తే వద్దంటామా..? అని సీఎం రేవంత్ ప్రశ్నించారు. రింగ్ రోడ్డు అంటే రింగ్ ఉండాలి కదా.. మరి సగం ఇచ్చి రింగ్ అని ఎలా అంటారని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్ర సమస్యలపై ఉమ్మడి పోరాటం కోసం అఖిలపక్షం పెడితే బీజేపీ వాళ్లు రాలేదు.. కేసీఆర్ ఏమైనా అంటారనే కిషన్ రెడ్డి ఆ సమావేశానికి రాలేదేమో అని సీఎం రేవంత్ అన్నారు. అన్ని రాష్ట్రాలను బీజేపీ సమానంగా చూడటం లేదని సీఎం రేవంత్ ఆరోపించారు. బుల్లెట్ ట్రైన్ గుజరాత్ ఇచ్చారు.. తెలంగాణ ఎందుకు ఇవ్వడం లేదని రేవంత్ ప్రశ్నించారు. తెలంగాణ కడుతున్న పన్నులు ఎంత .. తిరిగి కేంద్రం కేటాయించిన నిధులు ఎంత..? చర్చకు వస్తానంటే సీఎంగా తాను, భట్టి చర్చకు రావడానికి సిద్ధమని కిషన్‌రెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం 99 సార్లయినా ఢిల్లీ వెళ్తానని చెప్పారు. తాను ఢిల్లీకి వెళ్లడం వల్లనే హైదరాబాద్‌లో అభివృద్ధి కావాల్సిన క్లియరెన్స్ వచ్చిందని రేవంత్ చెప్పారు. పట్టభద్రుల ఎన్నికల్లో అసలు పోటీ చేయకుండా తప్పించుకున్నది బీఆర్ఎస్ కాదా..? అని రేవంత్ ప్రశ్నించారు. హరీశ్ రావు లాంటి వాళ్ళు దొంగ దెబ్బ తీశారని సీఎం చిట్‌చాట్‌లో కామెంట్ చేశారు. మందకృష్ణ మాటలు బీజేపీ మాటలుగా కొట్టిపడేశారు. ఏపీలో అసలు వర్గీకరణే మొదలుకాలేదని తిప్పికొట్టారు. గతంలోనే పూర్తిచేసి ఉంటే ప్రమాదం జరిగేదికాదు.. చావులను కూడా రాజకీయాలకు వాడుకుంటున్నారని రేవంత్ విమర్శించారు.

# పంటలపై అసత్య ప్రచారం

హైదరాబాద్,మార్చి10( జర్నలిస్ట్ వార్త):
రైతన్నల చేతికొచ్చిన పంటలను కాపాడేందుకు జిల్లాల్లో యం త్రాంగం సమన్వయంతో పనిచేయాలని మంత్రు లు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, చీఫ్ సెక్రెటరీ శాంతికుమారి జిల్లా కలెక్టర్లు, ఎస్పీ లు, వ్యవసాయ, సాగునీరు, విద్యుత్ అధికారులను ఆదేశించారు. ఎక్కడా కూడా విద్యుత్ సరఫరాకు డోకా లేదని, నీటి వనరుల కొరతలేకుండా చూడాలని, కొందరు వ్యక్తులు, కొన్ని శక్తులు చే సే అసత్య ప్రచారాలను గుర్తించి ఎప్పటికప్పుడు తిప్పి కొట్టాలని, ప్రజలకు, రైతాంగాన్ని ఆందోళనకు గురిచేసే సంఘటలకు కారకులను గుర్తించి కేసులు నమోదు చేయాలని సూచించారు. సోమవారం సాయంత్రం సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్కడా గోప్యతలేకుండా క్షేత్ర స్థాయిలో ఉన్న వాస్తవాలు బాహ్య ప్రపంచానికి వివరించాలని, చేతికొచ్చిన పంటను కాపాడడం రాష్ట్ర ప్రభుత్వ కర్తవ్యమనే విషయాన్ని గుర్తించాలని నీటి పారుదల శాఖ మంత్రి



ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చే శారు.

సాగునీటి విషయంలో అసత్య ప్రచారాలు ఎక్కువగా వస్తున్నాయని, ఈవిషయంలో నీటిపారుదల శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ వాస్తవాలను ప్రజలకు వివరించాలని అధికారులను ఆదేశించారు. రబీ సీజన్ పంట మరో పక్షం రోజుల్లో చేతికి రానున్నందున ఆయా జిల్లాల అధికారులు సమన్వయంతో కలసి క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ రైతాంగానికి తోడ్పాటు నందించాలని మంత్రి సూచించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో నిజ నిజాలు తెలుసుకోకుండా పంట నష్టం గురించి జరుగుతున్న ప్రచారం సత్య దూరమని తెలిపారు. బోర్లు ఎండి పోవడమో,మోటార్లు కాలి పోవడం వంటి పరిణామాలతో పంట నష్టం జరుగుతుందంటూ జరుగుతున్న అసత్య ప్రచారాన్ని రాజకీయంగా వినియోగించుకునేందుకు కొన్ని శక్తులు రంగంలోకి దిగాయని అలాంటివాటిపట్ల అప్రమత్తంగా ఉండాలని మంత్రి తుమ్మల సూచించారు.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలకు లోబడి రబీ పంట విషయంలో ప్రభుత్వ యంత్రాంగాన్నిఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూనే వీడియో కాన్ఫరెన్స్ ల ద్వారా సమగ్ర సమాచారం తెప్పిస్తున్నామని చెప్పారు. అందులో భాగంగానే నీటిపారుదల శాఖతో సమన్వయం చేసుకుని అన్నపూర్ణ సాగర్ నుంచి రంగనాయక సాగర్ కు 1.5 టి.ఎం.సి నీటిని విడుదల చేయడంతో పాటు పంప్ హౌజ్ ల మరమ్మతులు చేపట్టినట్లు ఆమె వివరించారు.

-------------

# సిఎం ఆమరణ దీక్ష చేయాలి

హైదరాబాద్,మార్చి10( జర్నలిస్ట్ వార్త):
టిడిఆర్ బాండ్ల వ్యవహారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ కుంభ కోణానికి తెరలేపబోతున్నారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చుట్టూ నలుగురు రియల్ ఎస్టే ట్ బ్రోకర్లు ఉన్నారని, వారి సహకారంతో డబ్బులు భారీగా సంపాదిస్తున్నారని అన్నారు. 1947 నుం చి దేశ చరిత్రలో అవినీతి మార్గంలో డబ్బులు సం పాదించడానికి అత్యధిక మార్గాలు తెలిసింది రేవం త్ రెడ్డి మాత్రమే అని పేర్కొన్నారు. ఇప్పటివరకు ఏ ముఖ్యమంత్రికి ఇంత స్థాయిలో డబ్బులు సం పాదించడం తెలియదేమో అని వ్యాఖ్యానించారు. టిడిఆర్ బాండ్ల విషయంలో రేవంత్ రెడ్డి కొత్త తరహా దోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. తమ హయాంలో జిహెచ్‌ఎంసిలో 400 ఎకరాల భూమి టిడిఆర్ ద్వారా సేకరించామని, ఇప్పుడు సిఎంకు చెందిన నలుగురు వ్యక్తులు హైదరాబాద్‌లో విచ్చలవిడిగా టిడిఆర్‌ను కొనుగోలు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రైవేట్ వ్యక్తుల దోపిడీ పె రిగి ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోందని పే ర్కొన్నారు. ఇండియా టుడే సదస్సులో రేవంత్ రెడ్డి దివాళాకోరుతనం బయట పెట్టుకున్నారని మండిపడ్డారు. ఎంఎల్‌సి అభ్యర్థుల నామినేషన్ల ప్రక్రియ సందర్భంగా సోమవారం బిఆర్ఎస్‌ఎల్‌పి కార్యాలయంలో బిఆర్ఎస్ ఎంఎల్‌సి అ భ్యర్థి దాసోజు శ్రవణ్, ఇతర పార్టీ నేతలతో కలిసి కెటిఆర్ మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. ఈ సందర్భంగా కెటిఆర్ పలు అంశాలను ప్రస్తావించారు. దాసోజు శ్రవణ్‌ను 2023లోనే కెసిఆర్ ఎంఎల్‌సిగా నామినేట్ చేస్తే అప్పుడు గవర్నర్, బిజెపి నేతలు ఆపారని పేర్కొన్నారు. పట్టుబట్టి బిజెపి ఆపిందని అన్నారు. ఇప్పుడు తిరుగులేని సమాధానంతో కెసిఆర్ ఎంఎల్‌ఎ కోటాలో అవకాశం కల్పించారని తెలిపారు. ఆయన గతంలో టిఆర్ఎస్‌ను వీడకపోతే ఎప్పుడో ఎంఎల్‌సి అయ్యేవారని చెప్పారు. ఎంఎల్‌ఎల భేరసారాలకు అవకాశం ఇవ్వకూడదని ఉద్దేశంతోనే అదనపు అభ్యర్థిని ఈ ఎంఎల్‌సి ఎన్నికల్లో నిలపలేదని తెలిపారు. గతంలో కాంగ్రెస్ చేసినట్లుగా



ఎంఎల్‌ఎలను కొనుగోలు చేసి పదవులు దక్కించుకోవాలని దుర్మార్గపు ప్రయత్నం తమ పార్టీ విధానం కాదని స్పష్టం చేశారు అందుకే ప్రస్తుత రాజకీయ పరిణామాలు సభలో ఉన్న బలాల మేరకు ఒక అభ్యర్థిని నిలిపామని తెఇలపారు. టిడిఆర్‌పై సిఎం శ్వేత పత్రం విడుదల చేయాలి : రాబోయే రోజుల్లో ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్(ఎఫ్ఎస్ఐ)ని నియంత్రిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని, ఆ ప్రకటన తర్వాత ఇన్‌సైడర్ ట్రేడింగ్‌కు పాల్పడతారని కెటిఆర్ ఆరోపించారు. టిడిఆర్‌పై సిఎం రేవంత్‌రెడ్డి శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి త్వరలో హైదరాబాద్ నగరంలో ఎఫ్ఎస్ఐ పైన పరిమితులు విధించబోతున్నారని, ఆలోగా హైదరాబాదులో ఉన్న టిడిఆర్ హక్కులను రేవంత్ రెడ్డి ముఠా కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఇప్పుడు అతి తక్కువ రేట్లకు కొని ఎఫ్ఎస్ఐ పరిమితి విధించగానే డిమాండ్ పెంచి అవే టిడిఆర్ లని అత్యధిక రేటుకి అమ్ముకోబోతున్నారని ఆరోపించారు. టిడిఆర్ ఇన్‌సైడర్ కుంభకోణం ఇడి విచారణకు అర్హమైనదని చెప్పారు. బిజెపి నేతలు రేవంత్‌ను కాపాడుతున్నారని ఆరోపించారు

అనుక్షణం ప్రజల పక్షం RNI NO: TELTEL/2023/87607
జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక..
మంగళవారం 11 మార్చి 2025

# ప్రభుత్వ నిబంధనలు అంటే అంత చులకనా?

- ఎవరి ధైర్యంతో నిర్మాణం చేస్తున్నారు?
- పర్మిషన్ లేకుండా నిర్మాణం ఎలా ప్రారంభిస్తారు?
- కలెక్టర్ ఆదేశించేంతవరకు అధికారులు ఏం చేస్తున్నారు?
- అసలు అధికారులు విధి నిర్వహణలో ఉన్నారా?
- అధికారులు బాధ్యతగా వ్యవహరిస్తే అక్రమ నిర్మాణం ఎలా జరుగుతోంది?
- ఒకవేళ ఏదైనా ముడుపులు ఆశించారా?
- అందువల్లే ఇప్పటివరకు చర్యలు తీసుకోలేకపోయారా?
- ఐనవోలు మండలంలో దారితీస్తున్న అనుమానాలు


పూర్తి కావచ్చిన అనుమతులు లేని నిర్మాణం



ఐనవోలు మండల పరిషత్ కార్యాలయం


సిబ్బంది లేక ఖాళీగా ఉన్న కుర్చీలు

**ఐనవోలు/మార్చి 10(జర్నలిస్ట్ వార్త):** ఐనవోలు మండలం పంతిని గ్రామంలో ప్రభుత్వ అనుమతులతో పని లేకుండా నియంతలా ఓ వ్యక్తి వ్యవహరిస్తున్నారు. వ్యవస్థలో ఇంత కట్టుదిట్టమైన నిబంధనలతో విధులు నిర్వర్తిస్తూ అధికార యంత్రాంగం పనిచేస్తున్నప్పటికీ ఆ వ్యక్తి వారిని, వారి బాధ్యతలను చులకనగా భావిస్తున్నారు. ఇప్పటివరకు కూడా, గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పునాది స్థాయి నుంచి ఇప్పటివరకు అనేకసార్లు నోటీసులు ఇచ్చామని ఐనవోలు ఎంపీఓ చెబుతున్నారు. నోటీసులు ఇచ్చి పగటిపూట వారి పనులను అడ్డుకుని సాయంత్రం వెళ్ళిపోగానే, రాత్రి సమయంలో నిర్మాణ పనులు చేపడుతున్నారని వారు వివరించారు. ప్రభుత్వ నిబంధనలు, అధికారుల పనితీరు అంటే తనకేమీ భయం లేనట్లుగా అనిపిస్తోంది. అందుకు నిదర్శనమే పునాదిస్తాయి నుంచి పూర్తిస్థాయి వరకు నిర్మాణం పూర్తి కావచ్చింది. గతంలో మండల పరిషత్ కార్యాలయం హనుమకొండలో ఉండేది. కార్యాలయ సేవలు అందుబాటులో లేని కారణంగా కాస్తో కూస్తో స్థానికులకు ఇబ్బందులు ఎదురయ్యేవి. మరి కొంతమంది అందుబాటులో అధికారులు లేరని నెపంతో తనదైన శైలిలో వ్యవహరించారంటే అర్థం ఉంది. అధికారులు అందుబాటులో లేని కారణంగానే వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉండేవి. స్థానికులకు ఏదైనా మండల పరిషత్ కార్యాలయంతో అవసరాలు ఉంటే హనుమకొండకు ప్రయాణం చేయాల్సి వచ్చేది. కొంతకాలం క్రితమే మండల పరిషత్ కార్యాలయం ఐనవోలు మండల కేంద్రానికి మార్చేశారు. కార్యాలయం మాత్రమే అందుబాటులోకి వచ్చింది తప్ప సేవలు అందుబాటులో ఉన్నట్లు అనిపించడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. అందుకు నిదర్శనంగా ఫంతిని గ్రామంలో వరంగల్ నగరానికి చెందిన ఓ వ్యక్తి తనదైన శైలిలో ప్రభుత్వ అనుమతులతో పని లేకుండా ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులు పూర్తి చేస్తున్నారు. బిజినెస్ కొరకు నిర్మిస్తున్న అంత పెద్ద నిర్మాణానికి అనుమతులతో పని లేకుండా ఎలా నిర్మిస్తున్నారు. సంబంధిత కుడా, పంచాయతీరాజ్ శాఖ, గ్రామపంచాయతీ అధికారులు, సిబ్బంది అడ్డుకోకపోవడానికి గల కారణాలేంటని స్థానికులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణం చేస్తున్న వారి వద్ద నుంచి అధికారులు ముడుపులు ఆశించడం వల్లే నిర్మాణ పనులు అడ్డుకోలేకపోతున్నారని బహిరంగ ప్రచారం జరుగుతోంది. గత కొంతకాలంగా పంచాయతీ పాలకవర్గం సమయం పూర్తయినప్పటి నుండి ఇప్పటివరకు స్పెషల్ అధికారుల పరిపాలనే కొనసాగుతుంది. పంతిని గ్రామానికి గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ మరెవరో కాదు ఐనవోలు ఎంపీడీఓ వెంకటేశ్వర్లు ప్రత్యేక అధికారిగా వ్యవహరిస్తున్నారు. మండల పరిషత్ కార్యాలయం, గ్రామపంచాయతీ సిబ్బందిని కలుపుకుని అనుమతులు లేని నిర్మాణాన్ని ఎందుకు ఆపలేకపోతున్నారన్న విషయం ఓ ప్రశ్నగా మిగిలిపోయింది. ఇట్టి విషయమై హనుమకొండ జిల్లా కలెక్టర్ పంతిని గ్రామంలో చేపట్టిన ఫంక్షన్ హాల్ నిర్మాణానికి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేవు, తక్షణమే వారి పనులను అడ్డగించాలని స్థానిక అధికారులను ఆదేశించినట్లు సమాచారం. గ్రామ స్థాయిలో అనుమతులు లేని నిర్మాణ కట్టడాలపై కలెక్టర్ స్థాయిలో సమాచారం వెళ్లడం వెనకాల అధికారుల నిర్లక్ష్యం, వారిపై వస్తున్న ఆరోపణలపై కాస్త దృష్టి పెట్టాలని పలువురు కోరుతున్నారు. పునాదిస్తాయి నుంచి ఇప్పటి వరకు పై కప్పు వేయడం తప్ప పూర్తి పనులు కంప్లీట్ చేశారు. అప్పటినుంచి ఇప్పటివరకు కలెక్టర్ ఆదేశించిన అధికారులే అడ్డుకోవాలని అనుకుంటే నిర్మాణ పనులు ముందుకు సాగేవి కాదు. అనుమతులు లేకుండా అటు అధికారులను, ఇటు చట్టాన్ని అతిక్రమించినందుకు నిర్మాణం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని, అంతర్గతంగా ప్రోత్సహించారని వస్తున్న ఆరోపణల మేరకు ప్రాథమిక విచారణ చేపట్టి, కారకులైన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికుల కోరుతున్నారు.

**సహకరించిన వారికి కనక వర్షం..**

ఎలాంటి అనుమతులు లేకుండా అతిపెద్ద ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులు పూర్తిస్థాయికి తీసుకువచ్చారు. గత కొంతకాలంగా స్పెషల్ అధికారి పాలనలో అధికార వ్యవస్థ ఉన్నప్పటికీ అడ్డుకోవడంలో విఫలమయ్యారు. మరి కొంతమంది ప్రశ్నించేందుకు సంఘటన స్థలానికి వెళ్లి, వస్తున్న వ్యక్తిని మందలించడంతోపాటు నిర్మాణ పనులను అడ్డుకున్న సందర్భాలు ఉన్నాయి. మళ్లీ యధావిధిగా నిర్మాణ పనులు కొనసాగుతూనే వచ్చాయి. ప్రశ్నించి నిలదీసిన వారు కాస్త సహకరిస్తే చాలు నిర్మాణం చేసే వ్యక్తి వారికి కనక వర్షం కురిపిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**ఉన్నతాధికారులకు ఫిర్యాదు..**

ఇటీవల ఫంక్షన్ హాల్ నిర్మిస్తున్న వ్యక్తి వద్దకు వెళ్లి సమస్యను లేవనెత్తిన వారు, పరిష్కరించేందుకు వెళ్లి వారు అతని వద్ద ముడుపులు స్వీకరించినట్లు హనుమకొండ జిల్లాలోని ఉన్నతాధికారులకు ఫంక్షన్ హాల్ నిర్మాణ కర్త ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. ఎవరు తన వద్ద ప్రోత్సాహంగా ఉంటూ సొమ్ము చేసుకున్నారో తెలియాల్సి ఉంది.

## లాలిత్య కుటుంబ సభ్యులకు న్యాయం జరిగే వరకు ప్రభుత్వంతో పోరాటం చేస్తాం

**-బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**





బోథ్/మార్చ్10(జర్నలిస్ట్ వార్త):గిరిజన బాలిక చిక్రం లాలిత్య కుటుంబ సభ్యులకు న్యాయం జరిగే వరకు ప్రభుత్వంతో పోరాటం చేస్తాం అని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. ఇచ్చోడ మండలం కేంద్రంలోని స్థానిక గిరిజన ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న చిక్రం లాలిత్య ఆదివారం రాత్రి అనుమానాస్పద స్థితిలో మృతి చెందగా సోమవారం పోస్టుమార్టం నిమిత్తం బోథ్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా విషయం తెలుసుకున్న స్థానిక బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హుట హుటిన బోథ్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి కుటుంబ సభ్యులకు పరామర్శించారు అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్షం వల్లే మరో ఆదివాసీ బిడ్డ చక్రం లాలిత్య మృతి చెందింది అని అన్నారు అక్కడ సంబధిత అధికారులను కుటుంబ సభ్యులకు ప్రశ్నించగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అని పై సమగ్ర దర్యాప్తు చేపట్టి బాధితురాలి కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలి అని ప్రభుత్వనికి డిమైండ్ చేశారు. అనంతరం అంత్యక్రియలకు తక్షణ సహాయం కింద 10 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా వారి వెంట నాయకులు అధికారులు ఉన్నారు.

## వ్యవసాయ మంత్రిని కలిసిన టీజీ క్యాబ్ చైర్మన్ డిసిసిబి చైర్మన్లు



హైదరాబాద్/మార్చి 10(జర్నలిస్ట్ వార్త): హైదరాబాద్ లోని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు నివాసంలో సోమవారం డిసిసిబి చైర్మన్లతో తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేశారు. అనంతరం డిసిసిబి బ్యాంకుల పనితీరు, సహకార సంఘాల బలోపేతం, వ్యవసాయ రుణాలపై మంత్రి చైర్మన్లతో చర్చించారు. ఈ కార్యక్రమంలో మెదక్ డీసీసీబీ చైర్మన్ దేవేందర్, అదిలాబాద్ డిసిసిబి చైర్మన్ బొజా రెడ్డి, నల్గొండ డిసిసిబి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, నిజామాబాద్ డిసిసిబి చైర్మన్ రమేష్ రెడ్డి, ఖమ్మం డిసిసిబి చైర్మన్ వేంకటేశ్వర్ రావు, మహబూబ్ నగర్ డిసిసిబి చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బోథ్ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులుగా అల్లకొండ పోతన్న



బోథ్/మార్చి10(జర్నలిస్ట్ వార్త): బోథ్ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులుగా అల్లకొండ పోతన్న ఎన్నికయ్యారు. సోమవారం మండల కేంద్రంలోని షాదిఖానాలో గ్రామంలోని 38 కులాల సభ్యులు సమక్షంలో ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికల్లో అల్లకొండ పోతన్న, బూస రాము, పాలిక్ చంద్ర మోహన్ లు అధ్యక్ష పదవికి పోటీ పడగా, అల్లకొండ పోతన్న విజయం సాధించారు. ప్రధాన కార్యదర్శిగా సాయినాథ్ గౌడ్, కోశాధికారిగా రాయిపెల్లి రమాకాంత్ తో పాటు ఐదుగురిని ఉపాధ్యక్షులుగా, పలువురిని కార్యవర్గ సభ్యులుగా, సలహాదారులుగా ఎన్నుకున్నారు.

## హెూరాహెూరీగా బోథ్ విడిసి ఎన్నికలు

**-విడిసి చైర్మన్ గా అల్లకొండ పోతన్న గెలుపు.**



బోథ్/మార్చి10(జర్నలిస్ట్ వార్త): బోథ్ విడిసి ఎన్నిక సోమవారం హెూరాహెూరీగా సాగింది అధ్యక్ష పదవికి నలుగురు నామినేషన్ వేయగా ఒకరు ఉపసంహరణ అయ్యారు ముగ్గురు బరిలో ఉండగా అందులో 36 కులసంఘ సభ్యుల నుండి ఇద్దరి చొప్పున 76 ఓట్లు ఉండగా అందులో 73 ఓట్లు పోల్ అయాయ్యి అందులో పోతన్న కి 37 ఓట్లు,రాము కి 35 ఓట్లు వచ్చాయి మరో అభ్యర్థి కి ఒక ఓటు వచ్చింది ... అలాగే ప్రధాన కార్యదర్శి కి ,కోశాధికారి కి ఒక్కో నామినేషన్ వచ్చింది ప్రధాన కార్యదర్శి గ సాయి నాథ్ గౌడ్,కోశాధికారి గా రమాకాంత్ ఎన్నిక అయ్యారు అనంతరం కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.ఈ ఎన్నికను సమర్థవంతంగా నిర్వహించినందుకు ఎన్నికల కమిటీ కి సభ్యులు సన్మానం చేశారు.నూతనంగా ఎన్నిక అయిన కార్యవర్గం కి ఎన్నికల హదక్ కమిటీ సన్మానం చేశారు ఈ ఎన్నికలు కమిటీ లో పుంద్రు దివాకర్ రెడ్డి,రావుల గణపతి,షేక్ అబుడ్,మల్లెపూల శివారెడ్డి,మాసం అనిల్ కుమార్ ఉన్నారు.

## లలిత కుటుంబానికి 50 లక్షల ఆర్థిక సాయం, ఒక ప్రభుత్వ ఉద్యోగం అందించాలి



బోథ్/మార్చి10(జర్నలిస్ట్ వార్త):లలిత కుటుంబానికి 50 లక్షల ఆర్థిక సాయం,ఒక ప్రభుత్వ ఉద్యోగం అందించాలని బోథ్ ఏఐఎస్ఎఫ్మండల అధ్యక్షులు మున్సిఫ్, కార్తీక్ అన్నారు.సోమవారం వారు మాట్లాడుతూ ఇచ్చోడా గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో 9 వ తరగతి చదువుతున్నా విద్యార్థి లలిత ఆదివారం రాత్రి అనుమాన స్థితిలో మరణించడం దురదృష్టకరమని. వెంటనే అధికారులు సమగ్ర విచారణ జరిపించి నిందితుల పై కఠిన చర్యలు తీసుకోవాలి బోథ్ ఏఐఎస్ఎఫ్ పక్షాన డిమాండ్ చేశారు. లలిత కుటుంబాని ప్రభుత్వం ఆడుకోవాలని లేని పక్షంలో ఉద్యమం తీవ్ర తరంగా ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమం సిపిఐ బోథ్ పట్టణ అధ్యక్షులు నరేష్, తదితరులు ఉన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**- అదనపు కలెక్టర్ అశోక్ కుమార్**





భూపాలపల్లి/మార్చి9(జర్నలిస్ట్ వార్త): ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అన్నారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 45 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అదనపు కలెక్టర్ స్వీకరించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. దరఖాస్తులు పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తూ పరిష్కరించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించకుండా ఉద్యోగ నియామకాలు చేయవద్దు

**-జిల్లా అధ్యక్షులు ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ**



**సత్తుపల్లి/మార్చి 10(జర్నలిస్టు వార్త).** ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించకుండా ఉద్యోగ నియామకాలు చేపడితే కాంగ్రెస్ పతనం తప్పదని ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పీ జిల్లా అధ్యక్షులు ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ హెచ్చరించారు. సోమవారం సత్తుపల్లి మండల కేంద్రంలో మాదిగల మహా ఆత్మగౌరవ డప్పు ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా సత్తుపల్లి మండలం కేంద్రంలోని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి చేరుకొని పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు పాల్గొన్నారు.

# పరీక్షల సమయంలో విద్యార్దులు ఆందోళన చెందవద్దు

**- జిల్లా డి సి ఇ బి కార్యదర్శి గారే కృష్ణమూర్తి**



**రాయపర్తి/ మార్చి 10(జర్నలిస్ట్ వార్త):** పరీక్షల సమయంలో విద్యార్దులు ఎలాంటి ఆందోళనకు చెందవద్దని జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు కార్యదర్శి గారే కృష్ణమూర్తి అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్ ఆదేశాల మేరకు సోమవారం మండల కేంద్రానికి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల,మహాత్మ ప్రైవేట్ పాఠశాలలలో జరుగుతున్న పదవ తరగతి ప్రీ ఫైనల్ పరీక్షలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఓఎంఆర్ షీట్ పై వారి వివరాలను సుక్రమంగా ఉండే విధంగా చూసుకోవాలని అన్నారు.పదవ తరగతి విద్యార్థులు భయం వీడి పరీక్షలు రాస్తే అద్భుతమైన ఫలితాలు రాబడుతారని అన్నారు.విద్యార్దులు మంచి ఫలితాలు సాధించి జిల్లాను మొదటి స్థానంలో నిలిపే విధంగా ఉపాధ్యాయులు అందరూ చొరవ చూపాలని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సరిత,లిమహాత్మ పాఠశాల ప్రిన్సిపాల్,సిఆర్పి రమేష్ పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాటం చేసిన గొప్ప సంఘ సంస్కర్త పూలే




రాయపర్తి/మార్చి10(జర్నలిస్ట్ వార్త): అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాటం చేసిన గొప్ప సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే అని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు గబ్బేట బాబు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ లో బాబు జగ్జీవన్ రామ్, మహాత్మ జ్యోతిరావు పూలే నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలను ఘనంగా సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్త్రీ విద్యాభివృద్ధికి కృషి చేసి స్త్రీ హక్కుల కొరకు సావిత్రి బాయి పూలే పోరాటం చేశారని అన్నారు.అగ్రవర్ణాలచే ఎన్నో అవమానాలు ఎదుర్కొన్న ఈ దేశపు మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే, ప్రతి ఒక స్త్రీ నేడు చదువుకుంటుందంటే దానికి కారణం సావిత్రిబాయి పూలే త్యాగం వల్లనే అని అన్నారు.ఇలాంటి యోధురాలు గురించి పాఠ్య పుస్తకాలలో ఎక్కడ కూడా లిఖించకుండా అగ్రవర్ణాలు జాగ్రత్త పడ్డారనీ అన్నారు.ఈ కార్యక్రమంలో ఐత మల్లేష్,గారే శ్రీనివాస్, మద్దెల వెంకటేశ్వర్లు, యాకన్న, కంటం వీరస్వామి, ఐత లక్ష్మణ్,సంపత్, చల్ల నరేష్, ఇల్లందుల చందు తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో విద్యార్థిని మృతి

**ఆదిలాబాద్,మార్చి10( జర్నలిస్ట్ వార్త):** : ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థిని అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. బజార్ హత్నూర్ మండలంలోని మోర్కండి గ్రామానికి చెందిన రాజేశ్వర్ కూతురు లాలిత్య చక్రం 9వ తరగతి చదువుతున్నది. ఆదివారం రాత్రి తోటి విద్యార్థులతో కలిసి భోజనం చేసి నిద్రపోయింది. ఉదయం విద్యార్థులంతా నిద్రలేచినప్పటికీ ఆమె.. మేల్కొనకపోవడంతో ఉపాధ్యాయులకు సమాచారం అందించారు. దీంతో విగతజీవిగా మారిన లాలిత్యను చూసిన ఉపాధ్యాయులు పోలీసులు, కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న సీఐ భీమేష్ వివరాలు సేకరించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని బోథ్ దవాఖానకు తరలించారు. కాగా, లాలిత్య కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారని ఉపాధ్యాయులు తెలిపారు. అయితే అనారోగ్యంపై పాఠశాల సిబ్బంది తమకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది.

# సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్దే లక్ష్యం

**-ఎంఎల్ఏ డాక్టర్ మట్టా రాగమయి దయానంద్**





సత్తుపల్లి/మార్చి10(జర్నలిస్ట్ వార్త): సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్దే లక్ష్యం మని ఎంఎల్ఏ డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. సోమవారం ద్వారకాపూరి కాలనీ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశం లో సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గం లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సహకారం తో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం అభివృద్ధి కీ మంజూరు అయినా నిధులు, అభివృద్ధి కార్యక్రమాలు గురించి వివరించడం జరిగిందన్నారు. సత్తుపల్లి నియోజకవర్గం లోని వేంసూరు మండలం, కల్లూరుగూడెం గ్రామం లో నూతన పామాయిల్ ఫ్యాక్టరీ కొరకు 240 కోట్లు మంజూరు,సత్తుపల్లి నియోజకవర్గం లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కొరకు 200 కోట్లు మంజూరు,యతలకుంట సీతారామ ప్రాజెక్ట్ భూ నిర్వాసితులకు 15 కోట్లు,రేజర్ల భూ నిర్వాసితులకు 2 కోట్లు,సత్తుపల్లి నియోజకవర్గం లో అభివృద్ధి కొరకు %జా, జా% సబ్ ప్లాన్ నిధులు 24 కోట్లు మంజూరు, నియోజకవర్గం లో ఈ జి ఎస్ నిధులు 30 కోట్లు మంజూరు, సి ఆర్ ఆర్ బిటి రోడ్లు 40 కోట్లు, ఎం ఆర్ ఆర్ బిటి రోడ్లు కొరకు 15 కోట్లు, ఎస్ డి ఎఫ్ సీసీ రోడ్లు కొరకు 10 కోట్లు, సి ఎస్ ఆర్ సీసీ రోడ్లు కొరకు 4 కోట్లు, డి ఐ ఎం ఎస్ డి సీసీ రోడ్లు కొరకు 22 కోట్లు ను సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధి కార్యక్రమాలకు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్య మంత్రివర్యులు బట్టి విక్రమార్క కి ఖమ్మం జిల్లా మంత్రివర్యులు తుమ్మల, శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలియజేసిన సత్తుపల్లిఎం మ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ . ముందు ముందు సత్తుపల్లి నియోజకవర్గం లో ప్రజలు ఆసిస్సులు తో మరేంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతాము అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు కాకుండా ఎన్నికలు నాడు ప్రజలకు ఇవ్వని హామీలు కూడా అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కటే అని తెలిపారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, సత్తుపల్లి పట్టణ మాజీ కౌన్సిలర్స్, సత్తుపల్లి నియోజకవర్గం 5 మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుంచే భగవద్గీత చదవటం అలవర్చుకోవాలి

**-సత్తుపల్లి ఏసిపి రఘు. ఎంఈఓ రాజేశ్వరరావు**





సత్తుపల్లి మార్చి 10(జర్నలిస్టు వార్త). విద్యార్థి దశ నుంచే దీనిని చదవటం అలవర్చుకోవాలని సత్తుపల్లి ఏసిపి రఘు అన్నారు.సోమవారం ఇస్కాన్( ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ కృష్ణ కాన్షియస్నెస్) ముంబై వారి ఆధ్వర్యంలో ఇటీవల సత్తుపల్లిలో విద్యార్థులకు భగవద్గీత పుస్తకాలను అందజేసి "వాల్యూ ఆఫ్ ఎడ్యుకేషన్" అంశంపై పోటీలు నిర్వహించారు. విజేతలకు జోహార్ నగర్ శ్రీకృష్ణ మందిరంలో బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏసీపీ రఘు, సత్తుపల్లి మండల విద్యాశాఖ అధికారి నక్కా రాజేశ్వరరావు, ఇస్కాన్ ప్రతినిధి నరసింహ పూజ దాస్ అతిథులుగా పాల్గొన్నారు.సత్తుపల్లి డివిజన్ ప్రైవేట్ పాఠశాలల సంఘ అధ్యక్షులు పసుపులేటి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏ సి పి రఘు మాట్లాడుతూ బాల్యం నుంచే భగవద్గీత చదవడం వలన విద్యార్థులలో మానసికస్థైర్యము ,నైతిక విలువలు, ఆధ్యాత్మిక విలువలు పెంపొందుతాయని పేర్కొన్నారు. తద్వారా భవిష్యత్తుకు బాటలు ఏర్పాటు చేసుకోవచ్చని విద్యార్థులకు సూచించారు.ఎంఈఓ రాజేశ్వరరావు మాట్లాడుతూ భగవద్గీతలోని ప్రతి శ్లోకము విద్యార్థుల్లో క్రమశిక్షణ, అంకిత భావం , సమయస్ఫూర్తిని పెంపొందిస్తాయని అన్నారు జీవన విధానంలో, కష్ట సమయాలలో మనం సరి అయిన నిర్ణయాలు ఎలా తీసుకోవచ్చు అనేది భగవద్గీత చదవడం వలన తెలుస్తుందన్నారు.ఇస్కాన్ ప్రతినిధి నరసింహ పూజ దాస్మా మాట్లాడుతూ భగవద్గీత జీవన గ్రంథం అన్నారు. మానవాళి మనుగడ దశ, దిశను సూచించే గ్రంథం అని అన్నారు. ఇస్కాన్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ తత్వాన్ని బోధించడం ద్వారా శాంతి స్థాపనకు కృషి జరుగుతుందన్నారు. వాల్యూ ఆఫ్ ఎడ్యుకేషన్ పై నిర్వహించిన పోటీలలో టాలెంట్ స్కూల్, విశ్వశాంతి విద్యాలయం, కే పి ఆర్ గౌతమ్ మోడల్ స్కూల్, మదర్ తెరిసా టెక్నో స్కూల్, వాణి విద్యాలయం, గీతాంజలి విద్యాలయం, త్రివేణి స్కూల్ లకు చెందిన 835 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వారిలో విజేతలుగా నిలిచిన వారికి అతిథులుచే బహుమతులు, మిగిలిన వారికి ప్రశంస పత్రాలు అందజేశారు. శ్రీకృష్ణ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆ ఆలయ కమిటీ అధ్యక్షులు కంచెటి రమేష్, సృజన సాహితి సంస్థ నిర్వాహకులు రామకృష్ణ, మధుసూదన రాజు , ఆయా పాఠశాలల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయిలో విజేతలు

జిల్లాస్థాయిలో కెపిఆర్ గౌతమ్ మోడల్ స్కూల్ కు చెందిన అఫీఫా( ప్రథమ స్థానం), విశ్వశాంతి విద్యాలయం కు చెందిన లోహిత (3వ స్థానం) , టాలెంట్ స్కూల్ కు చెందిన గీతిక (3వ స్థానం), వాణి విద్యాలయం కు చెందిన నాగ వర్షిత( 4 వ స్థానం), జోషిత్( 5వ స్థానం), మదర్ తెరిసా పాఠశాలకు చెందిన వర్షిని ( 5వ స్థానం) సాధించి అతిథులచే బహుమతులు అందుకున్నారు.

# రేషన్ బియ్యం నో స్టాక్

**- చౌక దుకాణాల చుట్టూ లబ్ధిదారులు ప్రదక్షిణలు**



పర్వతగిరి/మార్చి10(జర్నలిస్ట్ వార్త): నిరుపేదలకు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం సకాలంలో అందడం లేదు. ప్రతినెల 1వ, తేదీ నుంచి 15వ, తేదీ వరకు లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేయాల్సి ఉండగా, ప్రస్తుత మార్చి నెల పదవ తేదీ వచ్చినా ఇప్పటివరకు బియ్యం పంపిణీ చేయలేదు. గోదాముల్లో స్టాక్ లేకపోవడంతో చౌక ధరల దుకాణాలకు బియ్యాన్ని సరఫరా చేయలేకపోతున్నామని పౌరసరఫరాల శాఖ అధికారులు అంటున్నారు. గత ఫిబ్రవరి నెలలో సైతం ఇలాగే ఆలస్యంగా పంపిణీ చేశారు. వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో ఉన్న ఎంఎల్ ఎస్ పాయింట్ నుంచి మండలంలోని ఆయా గ్రామాల రేషన్ దుకాణాలకు బియ్యం సరఫరా చేస్తుంటారు. మండలంలో కొన్ని దుకాణాలకు బియ్యం అందించి, మరికొన్ని దుకాణాలకు బియ్యం సరఫరా చేయకపోవడంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. సన్న బియ్యం పంపిణీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం వాటి మాట దేవుడెరుగు..కానీ దొడ్డు బియ్యామైనా సకాలంలో పంపిణీ చేయడం లేదని లబ్ధిదారులు వాపోతున్నారు. స్టాక్ వచ్చిన డీలర్లు లబ్ధిదారులకు బియ్యం అందిస్తుండగా, స్టాక్ రాని చోట్లలో రేషన్ దుకాణాల చుట్టూ లబ్ధిదారులు ప్రదక్షిణలు చేస్తున్నారు. బియ్యం పంపిణీకి మరో 5 రోజులు మాత్రమే గడువు ఉండడంతో సకాలంలో సరఫరా చేసిన బియ్యం పంపిణీ చేస్తారా..? గడువు ముగిసిందని బియ్యం పంపిణీ నిలిపివేస్తారా? అంటూ లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి సకాలంలో రేషన్ బియ్యం పంపిణీ చేయాలని లబ్ధిదారులు డిమాండ్ చేస్తున్నారు.

# చట్టాలపై అవగాహనా అవసరం

**వైరా/మార్చి10(జర్నలిస్ట్ వార్త):**
చట్టాలపై అవగాహనా అవసరమణి హ్యూమన్ రైట్స్ సొసైటీ ప్రెసిడెంట్ ఆదూరి మణి అన్నారు.సోమవారం అభ్యుదయ సేవా సమితి ప్రెసిడెంట్ ఆదూరి మణి మాట్లాడుతూ వృద్దులకు సేవ చేయడం మాకు సంతృప్తినిస్తుందని, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఈ సహాయ కార్యక్రమాలను కొనసాగిస్తామని అన్నారు. ఎవరైనా సహాయం చేయాలని ఉంటే మాతో కలిసి పనిచేయవచ్చని కోరారు. అనంతరం సొసైటీ వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం మాట్లాడుతూ బహుజన అభ్యుదయ సేవా సమితికి హ్యూమన్ రైట్స్ సొసైటీ, వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి లు అనుబందంగా ఉన్నాయని, ఈ సంస్థల ద్వారా



సామజిక, సహాయ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, కార్యక్రమాల నిర్వహణకు రాష్ట్ర వ్యాప్తంగా సంస్థతో కలిసి స్వచ్చందంగా వివిధ స్థాయిలలో కార్యకర్తలు పనిచేస్తున్నారని అన్నారు.



స్వచ్చందంగా పనిచేస్తున్న ప్రతి సభ్యునికి ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక పాస్టర్ దిరిశనపు పురుషోత్తం, కారుమంచి దావీదు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యం వెలికి తీసేందుకె సైన్స్ ఎగ్జిబిషన్

## -ప్రతిభా విద్యాసంస్థల డైరెక్టర్ లక్కినేని ప్రసాద్





కల్లూరు/మార్చి10(జర్నలిస్ట్ వార్త):
విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ప్రతిభా విద్యాసంస్థల డైరెక్టర్ లక్కినేని ప్రసాద్ అన్నారు. సోమవారం స్థానిక ప్రతిభ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో ప్రిన్సిపల్ ఉస్మాన్ అధ్యక్షతన నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమానికి ముఖ్యఅధితిగా ప్రతిభ విద్యాసంస్థల డైరెక్టర్ లక్కినేని ప్రసాద్ పాల్గొని రెబ్బెన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూకేజీ నుండి తొమ్మిదవ తరగతి వరకు గల విద్యార్థులకు సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. గత వారం రోజులుగా దీనిపై విద్యార్థులు ఈ కార్యక్రమం మీద అవగాహన పెంచుకొని ఈరోజు ప్రదర్శించడం జరిగిందని తెలిపారు.విజ్ఞాన శాస్త్ర సిద్ధాంతాలను విద్యార్థులు అర్థం చేసుకొని వాటిని సరాళంగా విశదీకరించి చక్కటి ప్రయోగాలతో ప్రదర్శన నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రాజెక్టులను సెలెక్ట్ చేసుకుని వారే స్వయంగా ప్రయోగ పరికరాలను మన ఇండ్లలో,స్కూల్లో దొరికే వస్తువులను ఉపయోగించి తయారు చేయటం గొప్ప విషయం అన్నారు. దీనిని బట్టి విద్యార్థుల మేధోశక్తి ఏ విధంగా డెవలప్ అవుతుందో అర్థం చేసుకోవచ్చని అన్నారు. ప్రతి విషయంపై అవగాహన కలిగి, నేర్చుకోవడం జరుగుతుందని అన్నారు .ఈ సైన్స్ ఎగ్జిబిషన్ ద్వారా విద్యార్థులకు విజ్ఞాన శాస్త్రం పై ఆసక్తి పెరిగి వాటి లోతుల్లోకి వెళ్లి అర్థం చేసుకుంటున్నారని తెలిపారు. శాస్త్ర సిద్ధాంతాలపై చక్కని అవగాహన చేసుకోవడమే కాకుండా, వాటిని సామాన్య పరికరాలతో అందరికీ అర్థం అయ్యేలా విశదీకరించే స్థాయికి ఎదిగారని అన్నారు. విద్యార్థులలో వైజ్ఞానిక స్ఫూర్తి పెంచడానికి ప్రతి ఏడాది ఈ విధంగా సైన్స్ ప్రదర్శన చేసి అందరు విద్యార్థులను పాల్గొనేలా చేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు .ఈ సైన్స్ ఎక్స్పోలో విద్యార్థులు 78 రకాల ప్రాజెక్టులు ప్రదర్శించారు. విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ఎక్స్పో ను తల్లిదండ్రులు స్వయంగా పరిశీలించి తమ పిల్లల మేధో శక్తిని చూసి సంతోషించారు. సైన్స్ ఎక్స్పోలో పొల్యూషన్ పై ఎక్కువ మంది విద్యార్థులు ఫోకస్ పెట్టడం ఆశ్చర్యానికి గురిచేసిందని,నైట్రిక్ యాసిడ్ విశ్వవాయువులు ఏవిధంగా కంట్రోల్ చేయాలి, వాటిపై పూర్తి అవగాహన కలిగి ఉండటం అనేది గొప్ప విషయం అన్నారు. పొల్యూషన్ వల్ల చారిత్రాత్మక కట్టడాలు,జీవ జంతువులకు, మానవ మనుగడ కు ప్రమాదం పొంచి ఉందనే విషయాన్ని వారు తెలియజేయడం గొప్ప విషయం అన్నారు.ఫ్యాక్టరీల ద్వారా వాతావరణం లో కలిసే విషవాయువులు ఏ విధంగా తగ్గించాలి, వాటిని ఎలా నియంత్రించోచ్చు అన్న విషయంపై వారు అవగాహన కలిగి ఉండడం చూస్తే ఆశ్చర్యాన్ని గురిచేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది.





### సైన్స్ ఎగ్జిబిషన్ లో విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలు

సైన్స్ ఎగ్జిబిషన్లో పాల్గొన్న విద్యార్థులు హైడ్రాలిక్ బ్రిడ్జి, ఆమ్ల వర్షాలు, మ్యాగ్నెట్ స్పీడ్ బ్రేకర్స్, పొల్యూషన్,అస్తిపంజరం,3డి ఇమేజ్,జియో సైన్స్,యాంప్లి ప్లేయర్ బోర్డ్,ల్యాండ్ పొల్యూషన్, ఎయిర్ పొల్యూషన్,వాటర్ పొల్యూషన్,నీటి చక్రం,వేస్ట్ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్,ఎకో,ఫ్రెండ్లీ ఎనర్జీ సోర్సెస్,రక్త పరీక్షలు,వాటర్ సైక్లింగ్,రవాణా వ్యవస్థలో రకాలు, కేబుల్ కార్, ఇండియన్ కరెన్సీ,డ్రిప్ ఇరిగేషన్ వంటి పలు రకాల ప్రాజెక్టులపై చక్కటి ప్రదర్శన చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు నాగేశ్వరావు, రామకృష్ణ,యాకూబ్, నాగభూషణం, ప్రియాంక,శ్రీలక్ష్మి, కృష్ణకుమారి,అప్పారావు, నాగరాజు,శ్వేత,చైతన్య వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీను పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రాబోయే బడ్జెట్ సమావేశాల్లో వ్యవసాయ రంగానికి

# లక్ష కోట్ల రూపాయలను కెటాయిచాలి

బోథ్/మార్చ్10(జర్నలిస్ట్ వార్త): రాష్ట్ర ప్రభుత్వం నేటి నుండి ప్రారంభమయ్యే బడ్జెట్ సమావేశాల్లో వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యమిస్తూ లక్ష కోట్ల రూపాయల బడ్జెట్ ని కెటాయించాలని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న ఒక ప్రకటనలో తెలిపారు. గత సంవత్సరం పోల్చుకుంటే ఈ ఏడాది వ్యవసాయ చేసే రైతులు నానా అవస్థలు పడుతున్నారని, రైతులు పండించిన పంటకి మార్కెట్ సరైన మద్దతు ధర అందక పోవడంతో, మరి ముఖ్యంగా కౌలు రైతులు పండించిన పంటని ప్రయివేట్ వ్యాపారస్తులకు అతి తక్కువ ధరకి అమ్ముకున్న దృశ్యం కనిపించిందన్నారు.రైతులకి పూర్తి స్థాయిలో పంట రుణమాఫీ కాకపోవడంతో రైతులు వివిధ బ్యాంక్ లా ద్వారా అప్పుతీసుకోకుండా ప్రయివేట్ వడ్డీ వ్యాపారస్తులని ఆశ్రహించినారు.
రైతులకి పంటపెట్టుబడి ఆర్థిక సహాయం కింది రైతు భరోసా నిదులను మూడు ఎకరాల వరకు మాత్రమే నిధులు విడుదల చేసిన సందర్భం ఉంది. ఇంకా చాలా మంది రైతులకు పూర్తి స్థాయిలో రైతు భరోసా నిధులని విడుదల చేసి రైతుకి వెన్నుదన్నుగా ఉండవలసిన అవసరం ఉందన్నారు.రైతుకి ఆర్థిక భద్రత కల్పించడానికి ఈ ఖరీఫ్ నుండి (పంటల భీమా ) ఫసల్ భీమా పతకాన్ని అమలు చేయవలసిన అవసరం ఉంది. గత 2020 నుండి రైతులు పండించిన పంట పూర్తిగా అకాల వర్షాలతో నష్టపోయినా పరిస్థితి ఉందని తెలిపారు.



రైతులు చెల్లించాల్సిన భీమా ప్రీమియం రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలన్నారు. భూమిలేని రైతు కూలీలకు ప్రతి ఏడాదికి 12,000 రూపాయలు అందిస్తామని చెప్పి ఇంతవరకు ఇవ్వలేని పరిస్థితి దాపూరించిందన్నారు.రాష్ట్రంలో రైతు ఆత్మహత్యలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి.
రైతు ఆత్మహత్యలు జరుగకుండా వ్యవసాయశాఖ, రెవెన్యూ యంత్రాంగం ద్వారా అవగాహనా సదస్సులు నిర్వహించాలి.
ప్రస్తుతం నకిలీ విత్తనాలు బెడదా ఇప్పుడే ప్రారంభం అయ్యింది. నకిలీ విత్తనాలని అరికట్టెందుకు టాస్క్ ఫోర్స్, విజిలెన్స్ అధికారులచే ఒక కమిటీని వేసి పర్యవేక్షనా జరిపించే విదంగా చూడవలసిన అవసరం ఉందన్నారు. రైతులకి ఎలాంటి సమస్య రాకుండా ఉండేందుకు నాణ్యమైన విత్తనాలు రైతులకి అందించే దిశగా చూడవలసిన అవసరం ఉందని బొర్రన్న ఒక ప్రకటనాలో తెలిపారు.
ఉద్యాన పంటల సాగుకై ప్రోత్సహించాలి. ఆయిల్ ఫామ్ సాగు చేసేల ప్రోత్సహించవలసిన అవసరం ఉందన్నారు.

# ఘనముగా సావిత్రిబాయి128 వ వర్ధంతి

వర్ధన్నపేట/మార్చి10(జర్నలిస్ట్ వార్త):
వర్ధన పేట నియోజకవర్గ కేంద్రంలో అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం సావిత్రిబాయి పూలే128 వ వర్ధంతి సందర్భంగా సావిత్రిబాయి చిత్రపటానికి ప్రజాసంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా మాదిగల ఐక్య సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జన్ను రాములు. ఆర్ ఎస్ పి వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ మాట్లాడుతూ భారతీయ సంఘ సంస్కర్త భారత దేశంలోనే మొదటి ఉపాధ్యాయురాలు రచయిత నిమ్మ వర్గాల అభ్యున్న తికి కృషిచేసి కులమత బేధాలకు అతీతంగా సమాజాన్ని



ప్రేమించిన ప్రేమ స్వరూపిణి ఆధునిక విద్య ద్వారానే స్త్రీకి విముక్తి సాధ్యపడుతుందని నమ్మి సావిత్రిబాయి పూలే .పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించిన మొట్టమొదటి చదువుల తల్లి సావిత్రిబాయి పూలే కుల వ్యవస్థకు పితృస్వామ్యానికి వ్యతిరేకంగా మహిళల సకల హక్కుల కోసం పోరాటాలు నూతన వ్యవస్థ కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాలు చేర్చి విద్యార్థులకు యువతి యువకులకు తెలియజేయవలసిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో టి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరు పట్ల అంజయ్య ఎమ్మార్పీఎస్ రాష్ట్ర పోలిటిబ్యూరో సభ్యులు ఈరెలి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి జనగం చంద్రమౌళి గాదే గణేష్ చెరుపల్లి అశోక్ మరుపట్ల సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అసంపూర్ణ రోడ్ల నిర్మాణంతో పలు ఇబ్బందులు.

## -ఎమ్మార్వోకు వినతి పత్రం అందించిన బిజేపి నాయకులు.



**తల్లాడ/మార్చి10(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండల పరిధిలోని పలు గ్రామాలలో నిర్మిస్తున్న రోడ్లు అసంపూర్తిగా ఉన్నాయని బిజేపి మండల అధ్యక్షులు చల్లా నాగులు అన్నారు. మండల నాయకులతో కలిసి ఎమ్మార్వోకు వినతి పత్రం అందించారు.సోమవారం తల్లాడ తహసిల్దార్ కార్యాలయం నందు నిర్వహిస్తున్న గ్రీవెన్స్ డే లో భాగంగా తల్లాడ మండల పరిధిలోని ముద్దనూరు గ్రామం నుంచి రంగాపురం వెళ్లే రోడ్డు ఎన్నో నెలల నుంచి నిర్మాణం చేపట్టి అసంపూర్తిగా నిర్మాణం చేసి వదిలివేశారన్నారు. దానికి సంబంధించి ఎటువంటి పనులు జరగక అసంపూర్ణ రోడ్డు నిర్మాణంతో ప్రయాణికులు అనేక ఇబ్బందులు పాలవుతున్నారని తెలిపారు. దుమ్ము ధూళితో నిర్మాణం చేపట్టిన కంకర కూడా నాసిరకంగా తయారై ప్రయాణికులకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని సంబంధిత కాంట్రాక్టర్ల తో రోడ్ల నిర్మాణం త్వరగా చేపట్టి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చూడాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంగీతం సాయిచంద్,వేము అశోక్,గొల్లమండల నరేష్ ,రాయల్ రమేష్ దితరులు పాల్గొన్నారు.

# భగవద్గీత పోటీలలో టాలెంట్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ







**సత్తుపల్లి/మార్చి10(జర్నలిస్ట్ వార్త):** ఇస్కాన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన భగవద్గీత జిల్లా స్థాయి పోటీలలో స్థానిక సత్తుపల్లి టాలెంట్ స్కూల్ విద్యార్థి సిచ్ గీతికా(7వ తరగతి ) ఖమ్మం జిల్లా స్థాయిలో తృతీయ స్థానం సాధించి 12 వేల రూపాయలు విలువగల స్మార్ట్ వాచ్ ని బహుమతిగా అందుకోవడం జరిగింది., స్కూల్ టాపర్స్ గా ఎండీ రహీల్, బి రాంచరణ్ లు నిలిచారు.విజేతలకు సత్తుపల్లి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఏ రఘు,సత్తుపల్లి మండల విద్యాశాఖ అధికారి రాజేశ్వర్ రావు, లైబ్రరీయన్ రామకృష్ణ, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహిత మధుసూదన్ రాజు, ఇస్కాన్ నిర్వాహకుల చేతులమీదగా బహుమతులు అందుకోవడం జరిగింది
విజయం సాధించిన విద్యార్థి విద్యార్థులను టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ పులి శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ పులి అరుణ, స్కూల్ ఇన్చార్జ్ శంకర్ అభినందించారు.

# మాజీ ఎంపీటీసీ మాలతి నివాళులర్పించిన జక్కంపూడి కిషోర్

మార్చి10జర్నలిస్ట్ వార్త/10/
తల్లాడ మండలం బిల్లుపాడు మాజీ ఎంపిటిసి నల్లమోతు మాలతి అనారోగ్యంతో మృతి చెందాగా బిల్లుపాడు గ్రామంలో నల్లమోతు లక్ష్మణరావు వారి సతీమణి అనేక సేవా కార్యక్రమాలు చేసుకుంటూ పలు కుటుంబాలకు ఆర్థిక సహాయం చేస్తూ పేరు ప్రఖ్యాతలు



పొందినటువంటి వారు నల్లమోతు మాలతి ఎంపీటీసీగా సిసి రోడ్లు కానివ్వండి స్కూలు బిల్డింగులు అంగన్వాడి బిల్డింగ్స్ అనేక అభివృద్ధి చేశారు.నల్లమోతు లక్ష్మణరావు,సతీమణి అనారోగ్య కారణం మరణించినారు. వారి పార్థివ దేహానికి పూలమాల వేసిన జక్కంపూడి కిషోర్ బివాళులర్పించి, శ్రద్ధాంజలి ఘటిస్తున్న ఆత్మకు శాంతి చేకూరాలని, బిల్లుపాడు గ్రామ ప్రజలు ,కుటుంబానికి మేమంతా అండగా ఉంటామని అన్నారుబివారిఅంత్యక్రియలు ఖమ్మంలో జరుగుతాయి జరగ నున్నాయని హామీఇచ్చారు.



# భగవద్గీత పోటీలలో టాలెంట్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ




సత్తుపల్లి/మార్చి10(జర్నలిస్ట్ వార్త):భగవద్గీత పోటీలలో టాలెంట్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ కనపరిచారు. సోమవారం ఇస్కాన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన భగవద్గీత జిల్లా స్థాయి పోటీలలో స్థానిక సత్తుపల్లి టాలెంట్ స్కూల్ విద్యార్థి సిచ్ గీతికా(7వ తరగతి ) ఖమ్మం జిల్లా స్థాయిలో తృతీయ స్థానం సాధించి 12 వేల రూపాయలు విలువగల స్మార్ట్ వాచ్ ని బహుమతిగా అందుకోవడం జరిగింది., స్కూల్ టాపర్స్ గా ఎండీ రహీల్, బి రాంచరణ్ లు నిలిచారు.విజేతలకు సత్తుపల్లి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఏ రఘు,సత్తుపల్లి మండల విద్యాశాఖ అధికారి రాజేశ్వర్ రావు, లైబ్రరీయన్ రామకృష్ణ, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహిత మధుసూదన్ రాజు, ఇస్కాన్ నిర్వాహకుల చేతులమీదగా బహుమతులు అందుకోవడం జరిగింది..
విజయం సాధించిన విద్యార్థి విద్యార్థులను టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ పులి శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ పులి అరుణ, స్కూల్ ఇన్చార్జ్ శంకర్ అభినందించారు.

# కోనారెడ్డి చెరువును పరిరక్షించాలి

## - గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ నాయకులు



**వర్ధన్నపేట/మార్చి 10(జర్నలిస్ట్ వార్త):** వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని కోనారెడ్డి చెరువును పరిరక్షించాలని కోరుతూ సోమవారం బీఆర్ఎస్ నాయకులు గ్రీవెన్స్ లో కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు తెలిపిన వివరాల ప్రకారం గత కొన్ని సంవత్సరాలుగా కోనారెడ్డి చెరువు అక్రమనకు గురైందని తెలిపారు. చెరువు మత్తడి 234 మీటర్ల కాగా, ప్రస్తుతం 50 మీటర్లకు పరిమితమైందన్నారు. కోణారెడ్డి చెరువు నుండి దమ్మన్నపేట గ్రామానికి పోవాల్సిన బండ్ల బాట కనుమరుగై పోయింది. అట్టి భూమిని వెలికి తీసి బౌండరీస్ ఫిక్స్ చేయాలని చెప్పి ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. పిర్యాదు చేసిన వారిలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గోధుమల మధుసుదన్, మండల పార్టీ అధ్యక్షులు తూల్ల కుమారస్వామి, మాజీ జడ్పీటీసీ మార్గం బిక్షపతి, మాజీ మార్కెట్ చైర్మన్ గుజ్జ సంపత్ రెడ్డి, మాజీ ఐనవోలు చైర్మన్ సిల్వేరు కుమార స్వామి, మండల సీనియర్ నాయకులు చొప్పరీ సోమయ్య, తుమ్మల యాకయ్య, పట్టణ యూత్ అధ్యక్షులు తిరుపతి సురేష్, ప్రధాన కార్యదర్శి ఎండీ అజీమ్, పిట్టల రాజు తదితరులు పాల్గొన్నారు.

# వర్ధన్నపేటలో అంతర్జాతీయ మహిళ దినోత్సవం







**వర్ధన్నపేట/మార్చి10(జర్నలిస్ట్ వార్త):**
పిఆర్ టీయుటీఎస్ వర్ధన్నపేట ఆధ్వర్యంలో సోమవారం అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని ఘనముగా నిర్వహించారు. దీంట్లో భాగంగా ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటరమణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా సాధికారత ఆవశ్యకత పై ప్రసంగించారు.తెలంగాణ జిల్లా అధ్యక్షులు ఈదునూరి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ స్త్రీ శక్తి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఇంకను చెందవలసిన అవసరమున్నదని తెలిపారు. వర్ధన్నపేట అధ్యక్షులు నిమ్మ మనుజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మహిళా దినోత్సవం సందర్భంగా తమ సంఘ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్నినిర్వహిస్తున్నామని స్త్రీ జాతిని సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. మండల ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్ మాట్లాడుతూ లింగ వివక్ష అనేది ఇంకను పూర్తిగా నిర్మూలించబడలేదు అని, ఆ నిర్మూలన ఇంటినుండే మొదలవ్వాలని అన్నారు. అనంతరం మండల అభివృద్ధి అధికారి శ్రీమతి వెంకటరమణని, ఇల్లంద కాంప్లెక్స్ హెడ్మిస్ట్రెస్ శ్రీమతి విజయ లక్ష్మి ని ఘనముగా సన్మానించారు. అనంతరం వివిధ పాఠశాలలనుండి ఎంపిక చేసిన మహిళా ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలాసర్ అధ్యక్షులు శ్రీ ఈదునూరి రవీందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ మొహమ్మద్ అబ్దుల్ గఫార్ మండల విద్యా శాఖాధికారి శ్రీధర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు, బండ రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు, గట్టు వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ రావు, జిల్లాబాధ్యులు పారుపల్లి సమ్మ రెడ్డి శోభకిరణ్, బేతి సమ్మయ్య, కుసుమ కుమార స్వామి, మండల అసోసియేట్ అధ్యక్షులు తమ్మి దయాకర్, మహిళా ఉపాధ్యక్షురాలు కూరాకుల సుజాత, కరదర్శి ధార భవాని, కిషోర్, సర్వన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇప్పటికైనా కళ్ళు తెరిచేనా?

## - ఎస్సారెస్పీ కాల్వ వద్ద వరుస ప్రమాదాలు - ప్రాణాలు పోతున్న పట్టించుకోని అధికారులు

**పర్వతగిరి/మార్చి10(జర్నలిస్ట్ వార్త):**
పర్వతగిరి మండలంలోని కొంకపాక గ్రామ శివారు ఎస్సారెస్పీ డిబిఎం 48 కెనాల్ వద్ద వరుస ప్రమాదాలు సంభవించి ప్రాణాలు పోతున్నాయి. జరుగుతున్న ప్రమాదాలపై అధికారులు, ప్రభుత్వాలు పట్టించుకున్న పాపాన పోవడం లేదు. ఎస్సారెస్పీ కాలువ బ్రిడ్జి అంటేనే ప్రజలు, వాహనదారులు జరుకుతున్నారని చెప్పాలి. సుమారు 10 మంది వరకు వివిధ ప్రమాదాల్లో ఇప్పటికీ ప్రాణాలు కోల్పోయారు. సంఘటన జరిగిన సమయంలో మృతదేహాలను వెలికి తీసి చేతులు దులుపుకుంటున్నారు. అంతేగాని ప్రమాదాల నివారణ దిశగా అధికారులు చర్యలు చేపట్టడం లేదు. ఎస్సారెస్పీ అధికారులు గానీ, రోడ్లు భవనాల శాఖ అధికారులు గానీ ఎవరూ పట్టింపు లేని విధంగా వ్యవహరిస్తున్నారు. గతంలో ఇదే బ్రిడ్జి వద్ద కారు కాలువలో బోల్తా పడి కారులో ప్రయాణిస్తున్న నలుగురిలో ముగ్గురు మృత్యువాత పడ్డారు. అంతకుముందు రాత్రివేళ ద్విచక్ర వాహనంపై వరంగల్ నుంచి పర్వతగిరికి వస్తున్న క్రమంలో బ్రిడ్జి రెయిలింగ్ ఢీకొని ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నిర్వాహకుడితో సహా ఇరువురు వ్యక్తులు మృత్యువాత పడ్డారు. అనంతరం నెక్కొండ వైపు కెనాల్ లో ట్రాక్టర్ ఇంజన్ బోల్తా పడి ఒక గిరిజనులు మృతి చెందాడు. వరుసగా ప్రమాదాలు జరుగుతుంటే, వాహనదారులు చనిపోతున్న క్రమంలో నివారణ చర్యలు మాత్రం కనిపించడం లేదు.




### బ్రిడ్జి డిజైన్ లోనే లోపం

వరంగల్ నుంచి పర్వతగిరికి వచ్చే దారిలో ఎస్సారెస్పీ కాలువపై నిర్మించిన వంతెన నిర్మాణంలోనే లోపం ఉందని పలువురు మాట్లాడుతున్నారు. తీగరాజు పల్లి గ్రామం దాటిన తర్వాత నేరుగా దారి ఉండడంతో వాహనాలు స్పీడుతో ప్రయాణిస్తుంటాయి. కాల్వ వద్దకు వచ్చేసరికి ఒకేసారి మూలమలుపు ఉండడంతో కొత్తగా ఇటువైపు వచ్చే వాహనదారులు దారి అర్థం కాక తికమక పడుతూ ప్రమాదాలకు గురవుతున్నారు. కెనాల్ పక్క నుంచి మట్టి రోడ్డు ఒకటి ఉండగా, కెనాల్ పైనుంచి బీటీ రోడ్డు వెళ్తుంది. బీటి రోడ్డుపై పూర్తిగా మట్టి నిండి ఉండడంతో వాహనదారులు ఎటువైపు వెళ్ళాలో తెలియని అయోమయ పరిస్థితిలో పడిపోతున్నారు. దీంతో పక్కనే ఉన్న కాలువలో వాహనాలు పల్టీ కొడుతున్నాయి. గ్రామం నుంచి వచ్చే క్రమంలో రైస్ మిల్లులకు ఎదురుగా దారిని ఏర్పాటు చేసి, కాలువ మీదుగా నూతనంగా బ్రిడ్జిని నిర్మించి, కొంకపాక వైపు వచ్చే రోడ్డుకు కలిపితేనే దారి సాఫీగా సాగుతుంది. దీంతో ప్రమాదాలను నివారించే అవకాశం ఉంటుంది. ప్రభుత్వం, అధికారులు ఆ దిశగా దృష్టి సారించి ప్రమాదాలను అరికట్టాలని, వాహనదారులు, ప్రజల ప్రాణాలను పరి రక్షించాలని వాహనదారులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# క్రీడాకారులకు టీ షర్టుల పంపిణీ



**పర్వతగిరి/మార్చి10(జర్నలిస్ట్ వార్త):** పర్వతగిరిమండలం కొంకపాక గ్రామంలో కల్చరల్ అండ్ యూత్ స్పోర్ట్స్ అకాడమి ఆధ్వర్యంలో సోమవారం క్రీడాకారులకు టీషర్ట్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బొక్కల ప్రమోద్ మాట్లాడుతూ ఉగాది పండుగ సందర్భంగా నిర్వహించబోతున్న క్రికెట్ టోర్నమెంట్ లో మేనేజ్మెంట్ టీంకి టీషర్ట్ లను అందజేయడం జరిగిందన్నారు. అదేవిధంగా నిర్వహించనున్న టోర్నమెంటులో క్రీడాకారులు తమ ప్రతిభను కనబరిచి విజయాన్ని సాధించాలని ఆకాంక్షించారు. టీషర్ట్ ల పంపిణీలో క్రీడాకారులతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# వైకుంఠధామాల్లో వసతుల ఏర్పాటు

## - పర్వతగిరి ఎంపీఓ పాక శ్రీనివాసులు



పర్వతగిరి/మార్చి10(జర్నలిస్ట్ వార్త): పర్వతగిరి మండలం వివిధ గ్రామాల్లోని వైకుంఠధామాల్లో వసతుల ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీఓ పాక శ్రీనివాసులు తెలిపారు. సోమవారం ఆయన పర్వతగిరి, దౌలత్ నగర్, మాల్యా తండా వైకుంఠ ధామం లను సందర్శించి, పారిశుధ్యం, నీటివసతి, విద్యుత్ వసతులు కలిపించాలని సంబందిత పంచాయతీ కార్యదర్శులకు సూచనలు చేశారు. అక్కడకు వచ్చే గ్రామస్తులకు ఎలాంటి అసౌకర్యాలు ఎదురవకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. వారి వెంట పంచాయతి కార్యదర్శులు రఘు, విక్రమ్, రాజు, ఎంపీడబ్ల్యూలు ఉన్నారు.

# గ్రూప్-1 మార్కులు వెల్లడి

### టిజిపిఎస్సి వెబ్సైట్లో మెయిన్స్ నేడు గ్రూప్2 ఫలితాలు



హైదరాబాద్,మార్చి10( జర్నలిస్ట్ వార్త):
రాష్ట్రంలో గ్రూప్- 1 పరీక్ష ఫలితాలు విడుదల అయ్యాయి. 563 గ్రూప్-1 ఉద్యోగాల భర్తీకి నిర్వహించిన మెయిన్స్ పరీక్షలకు సంబంధించిన ప్రొవిజినల్ మార్కులను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టిజిపిఎస్సి) విడుదల చేసింది. టిజిపిఎస్సి కార్యాలయంలో సోమవారం కమిషన్ సభ్యులతో కలిసి చైర్మన్ బుర్రా వెంకటేశం గ్రూప్1 మెయిన్స్లో పేపర్ల వారీగా అభ్యర్థులు పొందిన మార్కుల జాబితాను విడుదల చేశారు. గత ఏడాదిలో జరిగిన గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షలకు 21,093 మంది హాజరయ్యా రు.టిజిపిఎస్సి అధికారిక వెబ్సైట్లో అభ్యర్థులు తమ టిజిపిఎస్సి ఐడీ, మెయిన్స్ హాల్టికెట్ నెంబర్, పుట్టిన తేదీ వివరాలతో పాటు క్యాప్చా కోడ్ ఎంటర్ చేసి పేపర్ల వారీగా మార్కులను పొందొచ్చు. గతేడాది అక్టోబర్ 21 నుంచి 27 వరకు గ్రూప్ -1 సర్వీసెస్ మెయిన్స్ పరీక్షలు నిర్వహించారు. మొత్తం ఏడు పేపర్లుగా నిర్వహించిన ఈ పరీక్ష వాల్యుయేషన్ ప్రక్రియను పూర్తి చేసిన అధికారులు.. మార్కుల వివరాలను తాజాగా అభ్యర్థుల లాగిన్లలో అందుబాటులో ఉంచారు. ఈ మార్కులను ఈ నెల 16 సాయంత్రం 5 గంటల వరకు డౌన్లోడ్ చేసుకోవచ్చు. అభ్యర్థులు మెయిన్స్లో సాధించిన మార్కుల షీట్లను డౌన్లోడ్ చేసుకొని రిక్రూట్మెంట్ ప్రక్రియ పూర్తయ్యే వరకు దాచి ఉంచాలని కమిషన్ సూచించింది.
గ్రూప్ 1 మెయిన్స్లో అభ్యర్థులు తమ మార్కుల రీకౌంటింగ్కు దరఖాస్తు చేసుకునేందుకు టిజిపిఎస్సి అవకాశం కల్పించింది. అభ్యర్థులు టిజిపిఎస్సి వెబ్సైట్లో సోమవారం(మార్చి 10) నుంచి ఈనెల 24వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ఒక్కో పేపర్కు రూ.1000 చొప్పున చెల్లించి మార్కుల రీకౌంటింగ్కు దరఖాస్తు చేసుకోవచ్చు. దీనికోసం కేవలం ఆన్లైన్లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. రీకౌంటింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత అభ్యర్థులందరి మొత్తం మార్కులను కమిషన్ వెబ్సైట్లో ఉంచుతారు. తుది జనరల్ ర్యాంకింగ్స్ జాబితాను విడుదల చేసి.. దాని ఆధారంగా సర్టిఫికెట్ల వెరిఫికేషన్కు పిలవనున్నారు. నోటిఫికేషన్లో సూచించినట్లుగా అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఇతర డాక్యుమెంట్లు సిద్ధంగా ఉంచుకోవాలని టిజిపిఎస్సి సూచించింది. మార్కుల షీట్లు డౌన్లోడ్, రీకౌంటింగ్ దరఖాస్తుకు సంబంధించి ఏవైనా సాంకేతికపరమైన సమస్యలు ఎదురైతే.. అభ్యర్థులు 040 - 23542185/040- 23542187 లేదా helpdesk@tspsc.gov.in ద్వారా సంప్రదించవచ్చని సూచించింది.
నేడు గ్రూప్ 2 జిఆర్ఎల్ విడుదల
షెడ్యూల్ ప్రకారం మంగళవారం గ్రూప్ 2 అభ్యర్థుల జనరల్ ర్యాంకింగ్ జాబితాను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిజిపిఎస్సి) ప్రకటించనున్నది. ఆ తర్వాత ఈనెల 19 వరకు గ్రూప్- 3 సహా ఇతర పరీక్షల ఫలితాలను వెల్లడించనున్నట్లు కమిషన్ తెలిపింది. ఈనెల 14న గ్రూప్- 3 పరీక్ష జనరల్ ర్యాంకింగ్ జాబితాను విడుదల చేస్తారు. వీటితో పాటుగా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టులకు నిర్వహించిన పరీక్షల తుది ఫలితాలను ఈనెల 17న, ఎక్స్టెన్షన్ ఆఫీసర్ ఉద్యోగ పరీక్షల జనరల్ ర్యాంకింగ్ జాబితా ఈనెల 19న ప్రకటించనున్నారు. రాష్ట్రంలో 563 గ్రూప్- 1 ఉద్యోగాలు, 783 గ్రూప్ -2, 1,365 గ్రూప్ -3 పోస్టులతో పాటు 581 వెల్ఫేర్ ఆఫీసర్ ఉద్యోగాలకు గతంలో పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే.

# ఆలయ నిర్మాణానికి 25 వేల విరాళం



పర్వతగిరి/మార్చి10(జర్నలిస్ట్ వార్త): మండలంలోని వడ్లకొండ గ్రామంలో రంగనాయకుల స్వామి గుట్ట ప్రాంగణంలో నూతనంగా సీతారామాంజనేయ స్వామి ఆలయ నిర్మాణం చేపట్టారు. కీర్తిశేషులు కొంగ సమ్మయ్య జ్ఞాపకార్థం వారి కుమార్తె గాడిపెల్లి స్వరూప-రాజేశ్వర్ రావు కూతురు మీసాల హర్షశ్రీ-రఘువెంకటేష్ దంపతులు హైదరాబాద్ వాస్తవ్యులు తమ వంతు సహాయంగా సోమవారం ఆలయ నిర్మాణానికి 25,116 రూపాయలు విరాళంగా అందించారు. వారి వెంట ఆలయ కమిటీ సభ్యులు అమడగాని రాజు యాదవ్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

**యాదగిరిగుట్ట,,మార్చి10( జర్నలిస్ట్ వార్త):**
యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దర్శించుకున్నారు. వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా యాగశాలలో నిర్వహిస్తున్న మహాపూర్ణాహుతికి హాజరయ్యారు. అదేవిధంగా చక్రతీర్థ స్నానంలో పాల్గొన్నారు. అంతకుముందు కొండపైన వీవీఐపీ అతిథి గృహ వద్దకు చేరుకున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అక్కడి నుంచి బ్యాటరీ వాహనంపై స్వామివారి మాడ వీధుల గుండా స్వయంభు పంచనరసింహస్వామి వారి దర్శించుకునేందుకు ఆలయంలోకి ప్రవేశించారు. ఆలయ ఉత్తర దిశలో ఏర్పాటు చేసిన యాగశాలలకు వెళ్లి పూర్ణాహుతిలో పాల్గొన్నారు. అనంతరం గర్భగుడిలో స్వయంభు నారసింహుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.



# ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి



పర్వతగిరి/**మార్చి10( జర్నలిస్ట్ వార్త):** ప్రమాదవశాత్తు చెరువులో పడి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన పర్వతగిరి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. సోమవారం ఎస్ఐ భోగం ప్రవీణ్ తెలిపిన వివరాల ప్రకారం కల్లెడ గ్రామానికి చెందిన దుగ్యాల వసంతరావు (60) అనే వ్యక్తి తన టు వీలర్ పై పర్వతగిరి వైపు వస్తుండగా పోలకమ్మ చెరువు వద్ద వాహనం అదుపుతప్పి ప్రమాదవశాత్తు చెరువుకి గల రైలింగ్ ఢీకొని క్రింద పడి, తలకి బలమైన గాయమై చెరువులో పడిపోయి మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి కూతురు జూలపల్లి శోభ ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# మరికొన్నేళ్ల పాటు వన్డేలు ఆడతా

## మా గురించి దుష్ప్రచారం చేయొద్దు -టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ


ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ అనంతరం టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటిస్తాడని సోషల్ మీడియాలో విపరీతంగా ప్రచారం జరుగుతోంది. కీలకమైన మ్యాచ్ లో కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ సొంతం చేసుకున్న రోహిత్ శర్మ తన కెరీర్ ప్లాన్ పై స్పందించాడు. తాను వన్డే ఫార్మాట్ నుంచి రిటైర్ కావడం లేదని స్పష్టం చేశాడు. తాను రిటైర్ అవుతున్నానంటూ దుష్ప్రచారం చేయవద్దని సైతం రోహిత్ శర్మ సూచించాడు. మరికొన్నేళ్ల పాటు వన్డేలు ఆడతానని చెప్పడంతో 2027 వన్డే వరల్డ్ కప్ నెగ్గడమే రోహిత్ శర్మ బిగ్ టార్గెట్ అని హాట్ టాపిక్ అవుతోంది.మాకు మద్దతు తెలపడానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు. దుబాయ్ మాకు హోమ్ గ్రౌండ్ కాదు కానీ ప్రేక్షకుల మద్దతుతో దీన్ని మా హోమ్ గ్రౌండ్‌గా మార్చారు. ఈ విజయం చాలా సంతృప్తినిచ్చింది. మా స్పిన్నర్లపై ఎన్నో చాలా అంచనాలు ఉన్నాయి. అందుకు తగ్గట్లుగా వారు రాణించారు. మంచి బౌలింగ్‌తో టోర్నీకి వచ్చాం. కేఎల్ రాహుల్ స్థిరంగా ఉన్నాడు. నిలకడగా ఆడుతూ ఒత్తిడికి ఎప్పుడూ భయపడలేదు. ఒత్తిడిలో తను సరైన షాట్లను ఎంచుకుంటాడు. బ్యాటర్లు కీలక సమయంలో రాణించి పరుగులు చేశారు.




వరుణ్ చక్రవర్తిలో ఏదో తెలియని మ్యాజిక్ ఉంది. ఇలాంటి పిచ్‌లపై ఆడితే జట్టులో కచ్చితంగా వరుణ్ లాంటి ఆటగాళ్లు ఉండాలని కెప్టెన్ కోరుకుంటాడు. మొదట్లో ఆడకపోయినా, తరువాత అవకాశాలు సద్వినియోగం చేసుకుని వికెట్ల వేట కొనసాగించాడు. మాకు ఎంతో మద్దతు తెలిపిన అభిమానుకు థ్యాంక్స్. వారికి మా అందరి తరఫున కృతజ్ఞతలు. 'గతంలో వరల్డ్ కప్ ముందు అప్పటి కోచ్ రాహుల్ ద్రావిడ్ తో మాట్లాడా. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు సైతం కోచ్ గౌతం గంభీర్ తో నా బ్యాటింగ్ గురించి మాట్లాడాను. భిన్నంగా ట్రై చేయాలని, జట్టు కోసం నా శైలిని మార్చుకుని మొదట్నుంచీ దూకుడుగా ఆడాలని చర్చించా. కొన్ని ప్రయోగాలు చేసినప్పుడు అన్ని ఫలితాలు మనకు అనుకూలంగా రావు. స్వభావాన్ని బట్టి అర్థం చేసుకుని ఆడటం కాకుండా, అటాకింగ్ మోడ్ లోకి వెళ్లాను. జట్టు ప్లాన్ ప్రకారం చాలా వరకు అమలు చేశాం. మాకు బ్యాటింగ్ లో డెప్త్ ఉంది. 5, 6 వికెట్లు తరువాత సైతం జడేజా బ్యాటింగ్ కు వస్తాడు. దాంతో చివర్లో వాళ్లు ఫినిష్ చేస్తారని గట్టిగా నమ్మేవాడ్ని. అందువల్లే చాలా మ్యాచ్ లలో వేగంగా ఆడేందుకు ప్రయత్నించి వికెట్లు సమర్పించుకున్నానని' రోహిత్ శర్మ తెలిపాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో మొదట న్యూజిలాండ్ ను 50 ఓవర్లలో 7 వికెట్లకు 251కే కట్టడి చేసిన భారత్ మరో 6 బంతులు మిగిలుండగానే లక్ష్యాన్ని ఛేదించింది. ఛాంపియన్స్ ట్రోఫీని మూడు సార్లు నెగ్గిన తొలి జట్టుగా చరిత్ర సృష్టించింది. గంగూలీ కెప్టెన్సీలో ఒకసారి, ధోనీ సారథ్యంలో ఒకటి, తాజాగా రోహిత్ శర్మ మూడో కప్ అందించాడు.

## జియో హాట్‌స్టార్.. వ్యూయర్‌షిప్

# రికార్డ్స్ అన్నీ బద్దలు!




దుబాయ్ వేదికగా జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ 2025 థ్రిల్లింగ్ ఫైనల్ లో భారత్ తిరుగులేని విజయం సాధించి విజయకేతనం ఎగురవేసింది. న్యూజిలాండ్ పై 4 వికెట్ల తేడాతో గెలిచి చరిత్ర సృష్టించింది. ఇదే సమయంలో ఈ ఫైనల్ మ్యాచ్ వ్యూవర్‌షిప్ కూడా భారీ రికార్డ్ కూడా సాధించింది. ఈ మ్యాచ్ ను భారీ సంఖ్యలో అభిమానులు వీక్షించారు.మొదట ఈ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 సెమీ ఫైనల్ మ్యాచ్ లో ఆస్ట్రేలియాతో తలపడింది భారత్. అప్పుడు ఈ రసవత్తరమైన పోరును జియో హాట్‌స్టార్‌లో దాదాపు 66 కోట మంది వీక్షించారు. అంతకుముందు ఫిబ్రవరి 23న జరిగిన భారత్ - పాకిస్థాన్ మ్యాచ్ ను 60.2 కోట్ల మంది చూశారు. ఇప్పుడా వ్యూవర్‌షిప్ రికార్డులను బ్రేక్ చేసి సరికొత్త రికార్డ్ సెట్ చేసింది ఫైనల్ మ్యాచ్ వ్యూవర్‌షిప్. మొదట న్యూజిలాండ్ ఇన్నింగ్స్ ఆడేటప్పుడు 39.7 కోట్ల వ్యూస్ నమోదయ్యాయి. ఆ తర్వాత భారత్ ఇన్నింగ్స్ ఆడే సమయంలో ఆ వ్యూవర్స్ సంఖ్య భారీగా పెరిగిపోయాయి. రోహిత్ శర్మ, గిల్ భాగస్వామ్యం నెలకొల్పేటప్పుడు, కోహ్లీ ఔట్ అయ్యే సమయంలో వ్యూవర్‌షిప్ భారీగా ఉన్నట్లు తెలిసింది. మొత్తంగా 90.1 కోట్ల వ్యూస్ వచ్చినట్లు సమాచారం అందింది.ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్లో టీమిండియా 252 పరుగుల లక్ష్యాన్ని 49 ఓవర్లలో ఛేదించి ఘన విజయాన్ని అందుకుంది. 12 ఏళ్ల తర్వాత మళ్లీ ఛాంపియన్స్ ట్రోఫీని దక్కించుకుంది. రోహిత్ శర్మ (83 బంతుల్లో 76బీ 7ఐ4, 3ఐ6) కీలక ఇన్నింగ్స్ ఆడి ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు అందుకున్నాడు. కివీస్ ప్లేయర్ రచిన్ రవీంద్ర 'ప్లేయర్ ఆఫ్ ద సిరీస్' అవార్డును దక్కించుకున్నాడు.

## మా ఓటమికి కారణం అతనే..: అంగీకరించిన కివీస్ కెప్టెన్



%దుబాయ్: ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీ విజేతగా భారత్ నిలిచింది. దాదాపు 12 సంవత్సరాల తర్వాత టీం ఇండియా ఛాంపియన్స్ ట్రోఫీని ముద్దాడింది. ఆదివారం న్యూజిలాండ్‌తో జరిగిన ఫైనల్‌లో భారత్ విజేతగా నిలిచింది. దీంతో భారతదేశ వ్యాప్తంగా అభిమానులు సంబరాలు జరుపుకుంటున్నారు. అయితే ప్రత్యర్థి న్యూజిలాండ్‌కు మాత్రం ఈ ఓటమి తీవ్ర నిరాశను మిగిల్చింది. టోర్నమెంట్ లీగ్ దశలోనూ, చివరికి ఫైనల్స్‌లోనూ భారత్ చేతిలో ఓటమిపాలైంది కివీస్ జట్టు. అన్ని రంగాల్లోనూ విఫలమై కప్పును చేజార్చుకుంది.అయితే దీనిపై న్యూజిలాండ్ కెప్టెన్ మిచెల్ శాంట్నర్ తమ జట్టు ఓటమికి కారణాలను వెల్లడించాడు. తమ ఓటమికి కారణంగా టీం ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మనే అని అతను అన్నాడు. టోర్నమెంట్ మొత్తం ఎన్నో సవాళ్లు ఎదురైన తట్టుకొని నిలబడ్డామని.. కప్పును దాదాపు అందుకోబోయి.. చేజార్చుకున్నామని శాంట్నర్ పేర్కొన్నాడు. ఓ మంచి జట్టు చేతిలో ఓటమిపాలైనట్లు తెలిపాడు. భారత జట్టును వరల్డ్ క్లాస్ బౌలర్లుగా వర్ణించిన శాంట్నర్.. ఇంకో 25 పరుగులు అయినా చేయాల్సిందని అన్నాడు. ఛేజింగ్‌లో రోహిత్ శర్మ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడని.. అతను కివీస్ నుంచి మ్యాచ్‌ను లాగేసుకున్నాడని అంగీకరించాడు.


# ఐపీఎల్‌కు కేంద్రం షాక్..

## పొగాకు, మద్యం అడ్వర్టయిజ్‌మెంట్ల మీద బ్యాన్




ఛాంపియన్స్ ట్రోఫీ-2025 ఎట్టకేలకు ముగిసింది. 3 వారాల పాటు అందర్నీ అలరించిన మెగా టోర్నీ భారత్-న్యూజిలాండ్ మధ్య జరిగిన సండే ఫైట్‌తో కంప్లీట్ అయింది. దీంతో ఇక అందరి ఫోకస్ క్రమంగా ఇండియన్ ప్రీమియర్ లీగ్ కొత్త సీజన్ వైపు మళ్లుతోంది. ఇప్పటికే అన్ని జట్లు నయా సీజన్ కోసం ప్రిపరేషన్స్ స్టార్ట్ చేశాయి. ఈ తరుణంలో క్యాష్ రిచ్ లీగ్ నిర్వాహకులకు బడా షాక్ తగిలింది. దాని గురించి మరింతగా తెలుసుకుందాం..ఐపీఎల్‌కు బిగ్ షాక్ ఇచ్చింది కేంద్ర ప్రభుత్వం. క్యాష్ రిచ్ లీగ్ మ్యాచుల ప్రసారం సమయంలో వచ్చే పొగాకు, మద్యం అడ్వర్టయిజ్‌మెంట్ల మీద బ్యాన్ విధించాలని స్పష్టం చేసింది. ఈ మేరకు ఐపీఎల్ ఛైర్‌పర్సన్‌కు లేఖ రాసింది కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ. సరోగసీ యాడ్స్‌ను కూడా టెలికాస్ట్ చేయొద్దని ఐపీఎల్ ఛైర్మన్ అరుణ్ సింగ్ ధుమాల్‌కు రాసిన లేఖలో హెల్త్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ అతుల్ గోయల్ స్పష్టం చేశారు.బీసీసీఐ నిర్వహించే టోర్నమెంట్లు, బోర్డుకు సంబంధించిన స్పోర్ట్స్ ఫెసిలిటీ సెంటర్లలో టొబాకో, ఆల్కహాల్, సరోగసీకి సంబంధించిన యాడ్స్‌ను ప్రదర్శించొద్దని కేంద్రం పేర్కొంది. ఐపీఎల్‌లో పాల్గొనే ఆటగాళ్లతో పాటు కామెంటేటర్లు కూడా అలాంటి ప్రొడక్ట్స్‌ను ప్రమోట్ చేయకుండా అడ్డుకోవాలని ఆరోగ్య మంత్రిత్వ శాఖ కోరింది. క్రికెటర్లు యూత్‌కు రోల్ మోడల్స్ అని తెలిపింది. దేశంలో అతిపెద్ద క్రీడా సంబురమైన ఐపీఎల్ మీద సామాజిక బాధ్యత ఉందని ఆరోగ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది. ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని.. పొగాకు, ఆల్కహాల్ ఉత్పత్తుల యాడ్స్ మీద బ్యాన్ విధించాలని రిక్వెస్ట్ చేసింది. కాగా, మార్చి 22 నుంచి ఐపీఎల్ కొత్త సీజన్ షురూ కానుంది. భారీ ఆదాయం సమకూర్చే పైతరహా యాడ్స్‌ను వద్దనుకుంటే బోర్డుకు నష్టం వాటిల్లే చాన్స్ ఉంది. ఈ నేపథ్యంలో కేంద్ర లేఖపై క్యాష్ రిచ్ లీగ్ నిర్వాహకులు ఎలా స్పందిస్తారో చూడాలి.

# చతికిల పడిన ఐపీఓ మార్కెట్






న్యూఢిల్లీ: సెకండరీ మార్కెట్లో కనిపిస్తున్న దిద్దుబాటు (కరెక్షన్) ప్రభావం ప్రైమరీ మార్కెట్‌పైనా కనిపిస్తోంది. గత మూడు వారాలుగా ఒక్క ప్రధాన కంపెనీ షేరు కూడా స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్టింగ్ కాలేదు. గత ఏడాది డిసెంబరులో 16 కంపెనీలు నిధుల సమీకరణ కోసం ఐపీఓలు జారీ చేశాయి. ఈ ఏడాది జనవరి నాటికి వీటి సంఖ్య ఐదుకు, ఫిబ్రవరికి నాలుగుకు పడిపోయాయి. ఇన్వెస్టర్లు ఆదరిస్తారో.. లేదోననే భయంతో అడ్వాన్స్‌డ్ సిస్టెక్, ఎస్ఎఫ్‌సీ ఎన్విరాన్‌మెంటల్ టెక్నాలజీస్, వినీ కార్పొరేషన్ అనే మూడు కంపెనీలు ఏకంగా తమ ఐపీఓలనే పక్కన పెట్టాయి.
గత ఏడాది 91 కంపెనీలు ఐపీఓల ద్వారా దాదాపు రూ.1.6 లక్షల కోట్లు సమీకరించాయి. అయితే ఈ ఏడాది ప్రారంభం నుంచి 'బేర్' పట్టుతో మార్కెట్ ట్రెండ్ మారింది. గత రెండు నెలల్లో లిస్టయిన ఐపీఓలూ మదుపరులకు పెద్దగా లాభాలు పంచలేక పోయాయి. అయినా మార్కెట్ కోలుకుంటే రూ.67,000 కోట్ల సమీకరణ కోసం ఐపీఓలు జారీ చేసేందుకు ఇప్పటికే 45 కంపెనీలు సెబీ ఆమోదం పొందాయి. ఇంకో రూ.1.15 లక్షల కోట్ల సమీకరణ కోసం మరో 69 కంపెనీలు సెబీ ఆమోదం కోసం ఎదురు చూస్తున్నాయి. ఇందులో 45 కంపెనీలు గత రెండు నెలల్లోనే దరఖాస్తు చేయడం విశేషం. మార్కెట్ కోలుకున్నా ఐపీఓల వాల్యుయేషన్లు సముచితంగా ఉంటే తప్ప మదుపరులు ఆదరించక పోవచ్చని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.మరో ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన సంస్థ ఏథర్ ఎనర్జీ ఐపీఓకు సిద్ధమవుతోంది. వచ్చే నెల (ఏప్రిల్)లో ఐపీఓకు వచ్చే అవకాశం ఉందని మర్చంట్ బ్యాంకింగ్ వర్గాల సమాచారం. ఈ ఐపీఓకు నాందిగా 1.73 కోట్ల కంపల్సరీ కన్వర్టబుల్ ప్రిఫరెన్స్ షేర్లను ఒక్కోటి రూపాయి ముఖ విలువ ఉన్న 24.04 కోట్ల ఈక్విటీ షేర్లుగా మార్చేందుకు ఏథర్ ఎనర్జీ బోర్డు ఈ నెల 8న ఆమోదం తెలిపింది. ఈ ఐపీఓ కూడా రూ.5,000 కోట్లకుపైగానే ఉంటుందని సమాచారం.టాటా గ్రూప్ నుంచి మరో బాహుబలి ఐపీఓ మార్కెట్‌కు రాబోతోంది. టాటా మోటార్స్ ఫైనాన్స్ కంపెనీని తనలో విలీనం చేసుకునేందుకు ఎన్‌సీఎల్‌టీ ఆమోదం లభించిన వెంటనే ఐపీఓకు వచ్చేందుకు టాటా క్యాపిటల్ సిద్ధమవుతోంది. ఎన్‌సీఎల్‌టీ ఈ నెలాఖరులోగా ఇందుకు అనుమతిస్తుందని భావిస్తున్నారు. ఈ ఐపీఓ రూ.17,000 కోట్ల వరకు ఉంటుందని మార్కెట్ వర్గాల అంచనా.

## హైదరాబాద్ నుండి మదీనాకు ఇండిగో కొత్త విమాన సేవలు ప్రారంభం




%జిఎంఆర్ హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం (జిహెచ్ఐఎఎల్) శుక్రవారం ఇండిగో ఎయిర్‌లైన్స్‌తో కలిసి హైదరాబాద్ నుంచి మదీనాకు కొత్త విమాన సేవలను ప్రారంభించింది. తొలి విమానం జిహెచ్ఐఎఎల్ సీనియర్ అధికారుల సమక్షంలో బయలుదేరింది. ఈ సేవలు ప్రతి వారం మూడు రోజులు- సోమవారం, గురువారం, శనివారం అందుబాటులో ఉంటాయి. ప్రయాణ సమయం 5 గంటలు 47 నిమిషాలు ఉంటుంది. ఈ కొత్త సేవతో అంతర్జాతీయ కనెక్టివిటీ మరింత మెరుగవుతుంది. ఈ సందర్భంగా జిహెచ్ఐఎఎల్ సిఇఒ ప్రదీప్ పనికర్ మాట్లాడుతూ, మదీనాకు ఇండిగో తొలి విమానాన్ని స్వాగతించడం ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు.



## కిజిలెల్మా... సరికొత్త మానవ రహిత విమానాన్ని అభివృద్ధి చేసిన టర్కీ

టర్కీ మొదటి మానవరహిత యుద్ధ విమానం కెజిలెల్మాను అభివృద్ధి చేసింది. బైరెక్టర్ డ్రోన్లను తయారు చేసిన బైకర్ కంపెనీ మొట్టమొదటి మానవరహిత యుద్ధ విమానం కిజిలెల్మాతో సిద్ధమైంది. పూర్తిగా స్వదేశీ టెక్నాలజీతో దీనిని టర్కీ రూపొందించింది. పరీక్షలో భాగంగా ఏరోడైనమిక్ సిస్టమ్ ఐడెంటిఫికేషన్ టెస్ట్‌ను విజయవంతంగా పూర్తి చేసుకుంది. పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లతో సంబంధాలు బలపర్చుకున్న టర్కీ ఈ దేశాలకు తన డ్రోన్‌లు అందించింది. టర్కీ నుంచి కొనుగోలు చేసిన బైరెక్టర్ డ్రోన్‌లను భారత సరిహద్దులో బంగ్లాదేశ్ మోహరించింది. ఈ పరిణామం భారత్‌కి వ్యూహాత్మక ఇబ్బందులను కలిగిస్తోంది. టర్కీకి భారత వ్యతిరేక దేశాలతో మంచి సంబంధాలు ఉండటంతో భారత్ కూడా తన డ్రోన్ విమానాలను సిద్ధం చేసుకుంటుంది.బైకర్ 2023లో తన ఎగుమతుల ద్వారా రూ.1.8 బిలియన్ డాలర్లను సాధించింది. ప్రపంచంలోనే అతి పెద్ద యూఏవీ ఎగుమతిదారుగా ఉంది. ఈ సంస్థ ఆదాయంలో దాదాపు 90 శాతం ఎగుమతుల ద్వారానే వచ్చాయి. బైరెక్టర్ టీబీ 2 యూసీఏవీ డ్రోన్ల కోసం 34 దేశాలతో, బైరెక్టర్ అక్సిన్సి ఉకాన్ డ్రోన్ల కోసం 11 దేశాలు బైకర్ తో ఒప్పందాలు చేసుకున్నాయి.

## పుత్తడి ధరలకు రెక్కలు



పసిడి పరుగులు ఇప్పట్లో ఆగే సూచనలు కనిపించడం లేదు. రోజురోజుకు బంగారం ధర పెరుగుతోంది. పెళ్లిళ్ల సీజన్ కావడంతో పుత్తడి ధరలకు రెక్కలు వచ్చాయి. వరుసగా రెండవ రోజు కూడా పెరిగిన ధరలతో బంగారం సామాన్యులకు షాక్ ఇస్తోంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాలు హైదరాబాద్, విజయవాడలో శుక్రవారం ధరలతో పోలిస్తే 22 క్యారెట్ల పసిడి ధర రూ. 200 మేర పెరిగి రూ. 84007 స్థాయికి చేరింది. అటు 24 క్యారెట్ల బంగారం ధర రూ. 330 మేర పెరిగింది. దీనితో ప్రస్తుతం పది గ్రాముల ధర రూ. 87770గా పలుకుతోంది. అయితే, పసిడి షాక్ ఇచ్చిన వేళ వెండి ధరలు కాస్త తగ్గి కిలో రూ. 107000గా ఉంది.



# కీర్తి సురేష్‌ను భయపెట్టిన పాత్ర ..!

కేరళలో పుట్టినప్పటికీ తమిళ్‌లో ఎక్కువ సినిమాలు చేసి తమిళ ముద్దుగుమ్మ అనిపించుకున్న కీర్తి సురేష్ ఇటీవలే పెళ్లి చేసుకుని కొత్త జీవితాన్ని మొదలు పెట్టింది. సుదీర్ఘ కాలంగా ప్రేమించిన వ్యక్తిని పెళ్లి చేసుకోవడంతో కీర్తి సురేష్ చాలా ఆనందంగా ఉంది. కోలీవుడ్‌లో వరుస సినిమాలతో స్టార్ హీరోయిన్‌గా దూసుకు పోతుంది. మరో వైపు బాలీవుడ్‌లోనూ హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. ప్రస్తుతం వెబ్ సిరీస్‌ను సైతం అక్కడ చేస్తుంది. టాలీవుడ్‌లోనూ ఈ అమ్మడికి మంచి క్రేజ్, డిమాండ్ ఉంది. ఇంతగా బిజీగా ఉన్న సమయంలో కీర్తి సురేష్ పెళ్లి చేసుకోవడంను చాలా మంది వ్యతిరేకిస్తున్నారు. మరో ఐదేళ్లు ఆగిన తర్వాత పెళ్లి చేసుకుని ఉంటే కెరీర్‌లో చాలా సాధించి ఉండేవారు అని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా కీర్తి సురేష్ ఒక ఇంటర్వ్యూలో ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ముఖ్యంగా తన కెరీర్‌లో అత్యంత కఠినమైన సమయం ఏంటని, తన కెరీర్ మొత్తం మీద షూటింగ్ చేస్తున్న సమయంలో ఛాలెంజింగ్‌గా అనిపించిన సినిమా ఏంటి అనే విషయాలపై కీర్తి సురేష్ స్పందించింది. తెలుగులో నటించిన మహానటి సినిమా సమయంలో కీర్తి సురేష్ తీవ్రమైన ఒత్తిడికి గురి అయిందట. మహానటి సావిత్రి పాత్రను తాను పోషించగలనా అనే అనుమానం వ్యక్తం చేసిందట. ఎంతో మంది చేయలేం అంటూ తిరస్కరించిన తర్వాత కీర్తి సురేష్ ఛాలెంజ్‌గా తీసుకుని సావిత్రి పాత్రలో నటించింది. సినిమాలో అద్భుతంగా నటించి ఏకంగా జాతీయ అవార్డును సైతం సొంతం చేసుకుంది. మహానటి సినిమాలోని కీర్తి సురేష్ నటనకు విమర్శకుల ప్రశంసలు దక్కాయి. అంతే కాకుండా ఆ సినిమా కారణంగా పాన్ ఇండియా రేంజ్‌లో కీర్తి సురేష్ కి మంచి డిమాండ్ పెరిగింది. ఇండస్ట్రీలో కీర్తి సురేష్ అంటే ఓ బ్రాండ్ అనే స్థాయిలో మహానటి సినిమా ఆమెకు పేరు తెచ్చి పెట్టింది. ఆ సినిమా కారణంగా చాలా లేడీ ఓరియంటెడ్ సినిమా ఆఫర్లు కీర్తి సురేష్ వద్దకు వచ్చాయి. అందులో కొన్నింటికి ఓకే చెప్పిన కీర్తి సురేష్ ఆ సినిమాల్లోనూ తన నటనతో మెప్పించింది. కీర్తి సురేష్ టాలీవుడ్‌లో టాప్ స్టార్ హీరోల సినిమాల్లో ఆఫర్ల కోసం వెయిట్ చేస్తుంది. మరో వైపు కోలీవుడ్‌లో మాత్రం క్రమం తప్పకుండా సినిమాలు చేసేందుకు గాను ఆఫర్లు వస్తూనే ఉన్నాయి.

# కన్నప్ప' నుంచి... 'సగమై.. చెరిసగమై' అంటూ సాగే ప్రేమ పాట విడుదల




డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప'పై పాజిటివ్ బజ్ ఏర్పడిన సంగతి తెలిసిందే. శివా శివా శంకర పాట, రీసెంట్‌గా రిలీజ్ చేసిన రెండో టీజర్‌తో సినిమా మీద అంచనాలు మరింతగా పెరిగాయి. ఈ మూవీని ఏప్రిల్ 25న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ చేయబోతున్నారు. ఈ క్రమంలో మరింతగా ప్రమోషనల్ కార్యక్రమాలను పెంచేశారు. ఈ సందర్భంగా ఓ బ్యూటీఫుల్ లవ్ మెలోడీ సాంగ్‌ను సోమవారం నాడు రిలీజ్ చేశారు. విష్ణు మంచు, ప్రీతి ముకుందన్ కనిపించే 'సగమై.. చెరిసగమై' అంటూ సాగే ఈ పాటను తాజాగా విడుదల చేశారు. ఈ పాటను రేవంత్, సాహితి చాగంటి ఆలపించారు. స్టీఫెన్ దేవస్సీ బాణీ హృదయాన్ని హత్తుకునేలా ఉంది. శ్రీమణి సాహిత్యం అందరినీ ఆకట్టుకునేలా ఉంది. ఈ సాంగ్ చిత్రీకరించిన తీరు, ఇక ప్రభు దేవా, బృందా కొరియోగ్రఫీ చేసిన విధానం, విష్ణు మంచు–ప్రీతి ముకుందన్‌ను చూపించిన తీరు, వారిద్దరి మధ్య కెమిస్ట్రీ అద్భుతంగా ఉంది. శివ భక్తుడైన కన్నప్ప పురాణ కథను వెండితెరపై ఆవిష్కరించబోతోన్నారు. విష్ణు మంచు కన్నప్పగా, అక్షయ్ కుమార్ శివుడిగా, ప్రభాస్ రుద్రుడిగా, కాజల్ పార్వతీ మాతగా ఈ చిత్రంలో కనిపించనున్నారు. మోహన్ బాబు, మోహన్‌లాల్, బ్రహ్మానందం వంటి అద్భుతమైన తారాగణంతో తెరకెక్కిన కన్నప్ప చిత్రం ఏప్రిల్ 25న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.

# శ్రీలీలకు చిరు సత్కారం



మెగాస్టార్ చిరంజీవి ఉమెన్స్ డే సందర్భంగా తన చెల్లెళ్లు మాధవి రావు, విజయ దుర్గ, తల్లి అంజనీదేవి, భార్య సురేఖతో కలిసి ఉన్న ఫోటోలను పోస్ట్ చేస్తూ తనతో పని చేసిన హీరోయిన్లతో పాటూ ప్రతీ ఒక్కరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలను తెలిపిన విషయం తెలిసిందే. అయితే అదే రోజు టాలీవుడ్ హ్యాపెనింగ్ హీరోయిన్ శ్రీలీల కూడా చిరంజీవిని కలిసి మహిళా దినోత్సవాన్ని జరుపుకున్న ఫోటోలను సోషల్ మీడియా ద్వారా షేర్ చేసి అందరికీ షాకిచ్చింది. ప్రస్తుతం విశ్వంభర షూటింగ్ అన్నపూర్ణ స్టూడియోస్ లో వేసిన స్పెషల్ సెట్స్ లో జరుగుతుంది. అదే స్టూడియోలో మరో షూటింగ్ లో ఉన్న శ్రీలీల, చిరంజీవి అక్కడే ఉన్నారన్న విషయాన్ని తెలుసుకుని ఆయన్ను కలవడానికి విశ్వంభర సెట్స్ కు వెళ్లింది. ఆ రోజు ఉమెన్స్ డే కావడంతో చిరంజీవి అక్కడే శ్రీలీలను శాలువా కప్పి సన్మానించి దుర్గాదేవి ప్రతిరూపమున్న శంఖాన్ని బహుమతిగా ఇచ్చారు. ఈ విషయాన్ని స్వయంగా శ్రీలీలనే సోషల్ మీడియా ద్వారా షేర్ చేసింది. ఓజీ శంకర్ దాదా ఎంబీబీఎస్ అంటూ మెగాస్టార్ తో దిగిన ఫోటోలను షేర్ చేసింది శ్రీలీల. మెగాస్టార్ ఆమెకు ఇచ్చిన ఆతిథ్యానికి ఎంతో సంబరపడిపోయిన శ్రీలీల, సెట్స్ లో తాను తిన్న రుచికరమైన ఉప్మా మరియు దోసెల గురించి కూడా ప్రస్తావించింది. ఉమెన్స్ డో రోజున చిరంజీవి గారు తనకు ఇచ్చిన బహుమతి చాలా ప్రత్యేకమని శ్రీలీల ఆ ఫోటోలను షేర్ చేస్తూ చెప్పుకొచ్చింది. ఇక శ్రీలీల నటించిన రాబిన్‌హుడ్ సినిమా రిలీజ్ కు రెడీ గా ఉంది. నితిన్ హీరోగా వెంకీ కుడుముల దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా మార్చి 28న రిలీజ్ కానుండగా, ఈ సినిమా ప్రమోషన్స్ డిఫరెంట్ గా జరుగుతూ ప్రతీ ఒక్కరినీ ఎట్రాక్ట్ చేస్తున్నాయి. దీంతో పాటూ బాలీవుడ్ లో కార్తీక్ ఆర్యన్ తో చేస్తున్న ఆషికి3 కోసం కూడా శ్రీలీల రెడీ అవుతుంది. మొత్తానికి శ్రీలీల పలు ఇండస్ట్రీల్లో తన సత్తా చాటుతూ రోజురోజుకీ మరింత బిజీగా మారిపోతుంది.



# అందాల తారకు లక్కీ ఆఫర్

'హరిహర వీరమల్లు సినిమాలో పంచమి అనే పాత్రలో నటిస్తోంది నిధి అగర్వాల్. ఆమె పాత్రలో గ్లామర్‌తో పాటు యాక్షన్ కూడా బాగానే ఉంటుందట. ఇప్పుడు నిధి అగర్వాల్‌కి మరో క్రేజీ ఛాన్స్ దొరికిందట. తమిళ హీరో సూర్య తెలుగులో ఎప్పుడు మంచి సినిమా చేస్తారా? అని తెలుగు ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మొత్తానికి ఆ సమయం ఇప్పుడు వచ్చేసింది. ఈ క్రమంలో దర్శకుడు వెంకీ అట్లూరికి సూర్య ఓకే చెప్పారు. ఏ గెటప్‌లు, సందేశాలు ఏమీ లేకుండా చక్కటి లవ్ స్టోరీని వెంకీ, సూర్యకి చెప్పారు. ఈ సినిమా జూన్ నుంచి ప్రారంభం కాబోతుంది. అయితే ఈ సినిమాలో ఇద్దరు హీరోయిన్స్‌కి స్కోప్ ఉందట. రెండో హీరోయిన్‌గా నిధి అగర్వాల్‌ను తీసుకోవాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. సితార నాగవంశీ ఈ సినిమాకి నిర్మాత. అన్నట్టు ఈ సినిమాకు మెయిన్ హీరోయిన్‌గా భాగ్యశ్రీ భోర్సేను తీసుకునే ప్లాన్‌లో ఉన్నారు. హరిహర వీరమల్లు సినిమాలో నిధి అగర్వాల్ పాత్ర విషయానికి వస్తే.. ఆమె పాత్ర చాలా బలంగా ఉంటుందని, సినిమాలో ఆమెకి ఓ బ్యాక్ స్టోరీ కూడా ఉంటుందని తెలుస్తోంది.

# అఖిల్ స్ట్రాంగ్ లైనప్..



అఖిల్ అక్కినేని కెరీర్ గత కొన్ని సంవత్సరాలుగా చాలా అప్‌డౌన్స్ చూస్తున్నాడు. అక్కినేని వారసుడిగా భారీ అంచనాలతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చినా, వరుస పరాజయాలు అతని మార్కెట్‌ను బాగా దెబ్బతీశాయి. ముఖ్యంగా ఏజెంట్ భారీ అంచనాల మధ్య విడుదలై, ఊహించని స్థాయిలో డిజాస్టర్ అవ్వడం అతనికి బిగ్ షాక్ లాంటిది. ఆ సినిమా తర్వాత అఖిల్ మళ్లీ పబ్లిక్ అప్పియరెన్స్‌లకు దూరంగా ఉంటూ, కొత్త సినిమాల ఎంపిక విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నాడనే టాక్ ఉంది. క్రియేషన్స్ బ్యానర్‌లో ఒక సినిమా, అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌లో మరో సినిమా లైనప్‌లో ఉన్నాయి. అయితే వీటిలో ఏ సినిమా ముందు సెట్స్‌పైకి వెళ్తుందో ఇంకా స్పష్టత రాలేదు. అన్నపూర్ణ స్టూడియోస్‌లోని ప్రాజెక్ట్ వచ్చే ఏడాది జనవరిలో మొదలవ్వొచ్చని సమాచారం. కానీ ఇంకా ప్రీ–ప్రొడక్షన్ పనులు సరిగా స్టార్ట్ కాలేదు. %ఖఎ% క్రియేషన్స్ ప్రాజెక్ట్ కూడా పూర్తిగా లాక్ కాలేదు. ఇదిలా ఉండగా, ఇప్పుడు కొత్తగా అఖిల్‌కు మరో ఆసక్తికరమైన ఆఫర్ వచ్చింది. స్టార్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ స్వయంగా నాగార్జున, అఖిల్‌ను కలిసి ఒక కథ వినిపించినట్లు టాలీవుడ్ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. పూరీ ఇటీవల లైగర్, డబుల్ ఇస్మార్ట్ సినిమాలతో తీవ్రంగా నిరాశపరిచాడు. కానీ ఇప్పుడిప్పుడే తన రైటింగ్ స్టైల్‌లో మార్పులు చేసుకుంటూ మళ్లీ ట్రాక్‌లోకి రావడానికి ప్రయత్నిస్తున్నాడు. ఆయన కథ వినిపించడమే కాకుండా, ఇది అఖిల్‌కు సరైన మాస్ మేకోవర్ ఇస్తుందనే కాన్సెప్ట్‌తో ముందుకొచ్చాడట. ఈ మూడు సినిమాలే కాకుండా, మురళీ కిషోర్ అబ్బూరుతో చేయబోయే ప్రాజెక్ట్ గురించి కూడా బజ్ ఉంది. చిత్తూరు బ్యాక్‌డ్రాప్‌లో పీరియాడికల్ యాక్షన్ లవ్ డ్రామాగా రూపొందే ఈ సినిమాపై కూడా నాగార్జున ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నట్లు టాక్. అలాగే ఈ సినిమాను %ఖఎ% క్రియేషన్స్‌తో కలిసి నిర్మించే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఫలితంగా అఖిల్ కోసం మూడు కాకుండా నాలుగు ఆఫర్లు లైనప్‌లో ఉన్నట్లుగా తెలుస్తోంది. ఈ స్థితిలో అఖిల్ ఏ ప్రాజెక్ట్‌ను ఫస్ట్ లాక్ చేయబోతాడనేది ఇప్పుడిప్పుడే హాట్ టాపిక్‌గా మారింది. పూరీ జగన్నాథ్ ప్రాజెక్ట్ మాస్ ఆడియన్స్‌ను టార్గెట్ చేయడం ఖాయం. క్రియేషన్స్ సినిమా ప్రొడక్షన్ పరంగా స్ట్రాంగ్‌గా ఉంటుందనేది మరో ప్లస్. అన్నపూర్ణ బ్యానర్‌లో మూవీ అయితే అఖిల్ కెరీర్ కు మరో బూస్ట్ లాంటిది. ఏది తీసుకున్నా, ఈసారి అఖిల్ ఓ హిట్ కొట్టి స్టాండర్డ్ పెంచుకోవాల్సిన అవసరం ఉంది. మొత్తానికి, మూడు కాదు.. నాలుగు సినిమాలు లైనప్‌లో ఉన్నప్పటికీ, అఖిల్ ఏది మొదట సెట్స్‌పైకి తీసుకెళ్తాడనేది చూడాలి.

# 'రామాయణ్' కీలక సన్నివేశాల చిత్రీకరణ

బాలివుడ స్టార హిరొ రణబర కపూర రాముడిగా, హీరోయిన్ సాయి పల్లవి సీతగా బాలీవుడ్ దర్శకుడు నితేష్ తివారీ రామాయణ్ చిత్రాన్ని తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. రావణుడిగా కన్నడ స్టార్ హీరో యష్ నటిస్తున్నారు. కాగా ఈ సినిమా తాజాగా ముంబైలో ఓ కీలక షెడ్యూల్ పూర్తి చేసుకున్నట్లు తెలిసింది. దీనిలో భాగంగా యష్ రణబీర్ కపూర్‌లపై కొన్ని కీలక సన్నివేశాలను షూట్ చేశారు. ఇక, తదుపరి షెడ్యూల్ వచ్చే వారం నుంచి ముంబైలోనే ప్రారంభించనున్నారు. ఆ షెడ్యూల్‌లో యష్‌తో పాటు ప్రధాన తారాగణంపై యుద్ధ నేపథ్య సన్నివేశాలు చిత్రీకరించనున్నారు. దర్శకుడు నితేష్ తివారీ రామాయణం రెండు భాగాలుగా తెరకెక్కిస్తున్నారు. మొదటి భాగాన్ని 2026 దీపావళికి గ్రాండ్‌గా విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. అలాగే రెండవ భాగం 2027 దీపావళి సందర్భంగా థియేటర్లలో విడుదల అవుతుందని తెలిసింది. ఈ సినిమాలో సన్నీ డియోల్, రకుల్, లారా దత్తా వంటి ప్రముఖ నటీనటులు కూడా నటిస్తున్నారు. ఈ సినిమాపై పాన్ ఇండియా వైడ్‌గా భారీ అంచనాలు ఉన్నాయి. ఎలాగూ పవిత్ర ఇతిహాసం రామాయణం ఆధారంగా రాబోతుంది కాబట్టి, అన్ని వర్గాల్లోనూ ఆసక్తి ఉంది.

